A.I.T.U.C. & T.U. Record.

# ANDHRA PRADESH I. L. T. D. Co., WORKERS' UNION

Registered (No. 1868) & Recognised

PURNANANDAMPET : : VIJAYAWADA-2

Ref. No. ............ Date 13-2-61

The Andhra Pradesh I.L.T.D.Co., Workers Union held its Vth Annual Conference on 25th and 26th January 1961. It was attended by 200 delegates from the 24 Branches the Union is having in various parts of the state. The Conference was presided over by Sri.K.L.Narasimham,M.P. the president of the Union, and inaguratedby Sri.K.Nagaiah,one of the Vice Presients of the Andhra Pradesh Trade Union Congress. Sri. R.Ch.Vengaiah one of the Vice Presidents of the Union hoisted the Unionxfakx. flag.

The Conference received fraternal greetings from the Chinese Light Industrial Trade Union, Singareni Collieires Workers Union, Kothagudem(S.India), All India Tobacco Employees Federation, and the I.L.T.D. Co Staff Assosiation. The Presient of the All India Mine Workers Federation Sri.T.B.Vithal Rao sent his message to the Conference.

The Area Manager of the I.L.T.D.Co.Ltd., Sri. Moult sent his greetings, and the Area Personnal Manager Sri.R.Ramandnda Rao greeted the conference in person.

Sri.O.S.Balajidas, General Secretary of the Union presented the report on the activities and the problems to the conference.

The Conference after a thorough discussion on the various problems adopted the following resolutions unanimously:-

RESOLUTIONS:

1. In Dec1960 the Management of the I.L.T.D. Co., gave the representatives of the A.P.I.L.T.D. Co. Workers Union statements of non seasonal Class B Workers in their Factories and Depots. In these statements the nuber of workers in various departments has been shown surplus to the requirements, aiming at, not to confirm or promote any worker in spite of his putting in a number of years of service in the company.

Therefore this conference feels, that the attitude of the Management in this regard is harmful to the workers and request the management to reconsider and change their attitude in this regard.

2. This conference expresses its dissatisfaction at the attitude of the management, in not bringing back Sri.A.Anjaneyulu the Vice President of the Union, Visakhapatnam to his original place, inspite of repeated represen tations, and requests the management to bring him back to his place immediately.

3. The Tobbacco Tripatiate Minimum Wages Committee appointed by the Government Of Andhra Pradesh recommended Minimum Wages for tobacco workers some nine months back and those wages were accepted by the State Minimum Wages Advisory Board longtime back. Inspite of it, the Government of Andhra Pradesh, which yielded to the pressure of the Tobacco Traders did not publish the wages and enforce them. It isxaax also learnt that the Government is trying to reduce the wages recommended by the Committee and the Board.

In this industry, which is earning huge profit, if the Government contnues to hold the above antidemocratic

and anti working class attitude, this conference warns, that all the Tobacco workers should get ready for a direct action. At the same time the conference requests the Pradesh Government to remove the unrest among tobacco workers by implementing the Minimum Wages as recommended by the committee, before the necessity for a direct action arises.

4. This conference unanimously supports the Appeal and the Resolutions of the Food and Tobacco International (W.F.T.U) adopted in the Conference held at Budapest and assures the International that the A.P.I.L.T.D. Co Workers Union shall make efforts to implement them, in all possible ways.

5. This Conference expresses its deep and regret, at the split that has taken place in the All India Tobacco Employees Federation which came into existance to protect the interests of the Tobacco workers by unitying them conuntrywide, against the attacks of the Tobacco monopolist concerns. This Confrence strongly feels that the A.P.I.L.T.D. Workers Union should take intiative to forge unity between the two groups in the federation, while requesting the leadership of the Federation to call for a special conference, inviting all the Unions in the country at an early date for discussing the organisational problems of the Federation and problems facing the workers.

6. The life of the workers is deteriorating due to the unlimited rise of prices of necessitites day by day. The life of the seasonal workers with a few months' work/year is becoming worse. Under these circumstances this conference demands that Government should control the prices of food grains and supply them through cheap grain depots.

7. This conference sends its warmst greetings to the World peace Council Conference going to take Place in India, and it decides to send a representative of the A.P.I.L.T.D.Co.Workers Union to participate in the conference. This conference further assures the world peace council, that this union shall implement the decessions of the Peace Council Conference in all possible ways.

The following office bearers were elected in the conference for the functioning of the Union in the ensuing year:-

President: Sri.K.L.Narasimham,M.P.(Vijayawada)
Vice Presidents:- G.S.Balajidas, Rajahmundry; G.Seetanna(Anaparty)
B.Lakshmaiah, Ongole, S.Anjaneyulu Visakhapatnam.
General Secretary: J.Satyanarayana Vijayawada.
Regional Secretaries:- K.Mallaiahlingam. Guntur.
G.S.R.Anjaneylu Kommuru
M.Narasimharao Kovvuru
T.Subbrao Nidadavolu

Treasurer: M.Mangaiah-.- Gollapreludi

---------

J.Satyanarayana
General Secretary

2 881

ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్

# పంచమ వార్షిక మహాసభ

[ గుంటూరులో 1961 జనవరి 25, 26 ]

Tobacco.

★

ANDHRA STATE I. L. T. D. CO. WORKERS' UNION
GOVERNORPET - VIJAYAWADA-2 S. Indra

# రిపోర్టు-తీర్మానాలు

వెల : 25 నయాపైసలు

# పంచమ వార్షిక మహాసభ

[రిపోర్టు - తీర్మానాలు]

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్‌యూనియన్ పంచమ వార్షిక మహాసభ గుంటూరులో 1961 జనవరి 25, 26 తేదీలలో యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహం (యం.పి.) గారి అధ్యక్షతన జరిగింది.

మహాసభకు వివిధ బ్రాంచిలనుండి 16,070 సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 200 మంది ప్రతినిధులు హాజరయినారు.

మహాసభకు చైనా లైట్ యిండస్ట్రీస్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నుండి, సింగరేణికాలరీస్ వర్కర్స్‌యూనియన్ (కొత్తగూడెం) నుండి, ఐ. ఎల్. టి. డి. కంపెనీ స్టాఫ్ అసోసియేషన్‌నుండి సందేశాలు వచ్చాయి. పార్లమెంటు సభ్యులు, అఖిలభారత కార్మిక గనుల ఫెడరేషన్ అధ్యక్షులు అయిన శ్రీ టి. బి. విఠలరావుగారు, అఖిల భారత టుబాకోఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ అఖిలేశ్వర ప్రసాద్‌గారు, ఐ. ఎల్.టి. డి. కంపెనీ ఏరియా మానేజరు శ్రీ మోబ్లి గారు మహాసభ జయప్రదం కావాలని కోరుతూ సందేశాలు పంపారు. కంపెనీ ఏరియాపర్సనల్ మానేజరు శ్రీ రామానందరావుగారు స్వయంగా విచ్చేసి సందేశమిచ్చారు.

మహాసభ ప్రారంభానికి ముందు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ రావి చినవెంగయ్యగారు యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కె. నాగయ్యగారు మహాసభను ప్రారంభించారు. వారు తమ ఉపన్యాసంలో కార్మికులు అనేక వీరోచిత పోరాటాలు, త్యాగాలుచేసి కొన్నిసౌకర్యాలు సంపాదించుకుంటుంటే రెండవ వైపున ప్రభుత్వం వాటిని అమలుజరపడానికి నిరాకరించడాన్ని ఖండించారు. పుగాకు కార్మికుల కనీసవేతనాల నమలు జరపకపోవడాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

ఈ సంవత్సరకాలంలో దివంగతులైన శ్రీ ఫిరోజ్‌గాంధీ, శ్రీమాలకొండయ్య, శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, యూనియన్ సభ్యుల మరణాలకు సంతాపం వారి కుటుంబాలకు సానుభూతి మహాసభ తెలియ చేసింది.

మహాసభాధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహంగారు మాట్లాడుతూ ప్రజలలో కార్మికులు ఒకభాగం గనుక ప్రజాసమస్యలయెడలకూడా కార్మికులు శ్రద్ధవహించాలనీ, అప్పుడే ప్రజల అండదండలతో కార్మికుల ప్రత్యేకసమస్యలు పరిష్కారం అవుతాయనీ, ఇట్టి ప్రజా ఐక్యతే మన గమ్యానికి చేరుస్తుందని చెప్పారు. ఇట్టి కృషికి కార్మికులలో రాజకీయ చైతన్యంయొక్క అవుసరాన్ని జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల అవగాహన అవుసరాన్ని ప్రబోధించా . ఐ.యన్.టి.యు.సి. వారు కార్మికులలో చీలికలు కలుగచేయడానికి పన్నుతున్న కుట్రలను నిరసించారు.

కార్మిక సంఘాలలో పనిచేసే కార్యకర్తలు, కార్మికులు కూడా తాము పనిచేసే పరిశ్రమ దాని స్థితిగతులను పరిపూర్ణముగా అధ్యయనం చేయాలంటూ పొగాకుపరిశ్రమకు సంబంధించిన యీదిగువ లెక్కలను వివరించారు.

పొగాకు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం మూడవస్థానాన్ని పొగాకు ఎగుమతులలో అయిదవ స్థానాన్ని కలిగివున్నది. పొగాకు భారతదేశంలో ఒక ముఖ్యమయిన వ్యాపార పంట. మనదేశ ఎగుమతులలో తొమ్మిదవ స్థానాన్ని, ప్రభుత్వానికి ఎక్సైజు సుంకం యిచ్చే వాటిలో రెండస్థానాన్ని పొందియున్నది. ఇది 1957-58 సంవత్సరంలో 43 కోట్లు ఎక్సైజు సుంకం చెల్లించింది. యేటా 15 కోట్ల రూపాయలు విదేశమారకం సంపాదిస్తోంది. మన దేశంలో 15 లక్షల పొగాకు ఉత్పత్తిదార్లు, 8 లక్షలమంది, పొగాకును బ్యారన్లలలో "క్యూర్" చేసే వారు ఉన్నారు.

1958 లో 8,72,000 ఎకరాలలో 53,10,00,000 పౌన్లు, 1959లో 8,86,000 ఎకరాలలో 58,90,00,000 పౌన్లు పొగాకు మనదేశంలో ఉత్పత్తి చేయబడింది. వ్యాపార పద్ధతిలో సిగరెట్లపొగాకు సుమారు 30

సంవత్సరాలనుండి భారతదేశంలో ఉత్పత్తి చేయబడుతోంది. సిగరెట్ల పొగాకు 2 లక్షల యకరాలలో పండించబడుతోంది. దీనిలో నూటికి 95 పాళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో పండించబడుతోంది.

సుమారు 5,00,00,000 పౌన్లు పొగాకు మనదేశంనుండి 50 దేశాలకు ఎగుమతి చేయబడుతోంది. ఇది దేశ ఉత్పత్తిలో నూటికి 15 నుండి 20 పాళ్ళవరకు ఉంటుంది. దీనిలో అత్యధికభాగం ఇంగ్లాండుకే పోతోంది.

1968 లో 826,00,00,000 పౌన్లు ప్రపంచ ఉత్పత్తిగా అంచనా వేయబడింది.

| | ముడిపొగాకు ఎగుమతి | | ఎగుమతిలో భాగం |
|---|---|---|---|
| 1955 లో | 98.8 | మిలియం పౌన్లు | 35,0 |
| 1956 ,, | 93.2 | ,, | 35.2 |
| 1957 ,, | 80.2 | ,, | 43.6 |
| 1958 ,, | 106.0 | ,, | 41,5 |
| 1959 ,, | 83.1 | ,, | 43.2 |

మనదేశంలో 15 సిగరెట్ ఫ్యాక్టరీలున్నాయి. ఇవి సంవత్సరానికి 3000 కోట్ల సిగరెట్లు ఉత్పత్తి చేస్తున్నాయి. సిగరెట్ల ఉత్పత్తి 1951 లో 100 అనుకుంటే 1952 లో 93.8 అయి 1959 లో 150.0 కు పెరిగింది. ఈ ఫ్యాక్టరీలు 6 బొంబాయిలోనూ, 3 ఆంధ్రప్రదేశ్‌లోనూ, 3 పశ్చిమ బెంగాలులోనూ, 1 మైసూరులోనూ, 1 బీహారులోనూ, 1 ఉత్తర ప్రదేశ్‌లోను ఉన్నాయి. యింపీరియల్ టుబాకో కంపెనీ, నేషనల్ టుబాకో కంపెనీ, గోల్డెన్ టుబాకో కంపెనీలు సిగరెట్ ఫ్యాక్టరీలను కలిగి వున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకుఫ్యాక్టరీ సంస్థలలో ఆదాయం 1952-53లో 281.67 లక్షలు అయితే 1958-59లో 533.15 లక్షలు. ఆంధ్రప్రదేశ్‌లోని 4780 ఫ్యాక్టరీలలో 38.3% పొగాకు ఫ్యాక్టరీ లున్నాయి.

పొగాకు క్యూరింగ్ బ్యారన్లు 1957లో ఆంధ్రప్రదేశ్‌లో 20,062 వుంటే 1958లో 20,840 ఉన్నాయి. వాటిలో 28% గోదావరి జిల్లాలోను మిగిలినవి గుంటూరు కృష్ణాజిల్లాల్లో ఉన్నాయి.

ఈ వివరాలు పుగాకు ఉత్పత్తి, ఎగుమతులు. లాభాలు, ఎలా పెరుగుతున్నాయో వివరిస్తున్నాయంటూ కార్మికవర్గం ఐకమత్యంతో, ధరల పెంపుదలతో దినదినం క్షీణిస్తున్న తమ జీవితాలు బాగుచేసుకోడానికి పోరాడాలన్నారు.

పిమ్మట ప్రధానకార్యదర్శి శ్రీ జి. యస్. బాలాజీదాసుగారు ప్రవేశపెట్టిన రిపోర్టుపై సుమారు 30 మంది ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు. వారి సూచనలతో రిపోర్టు ఆమోదించబడ్డది.

## రి పో ర్టు

గత మహాసభ 1960 జనవరి 24, 25, 26 తేదీలలో రాజమండ్రిలో జరిగింది. అంతకుపూర్వపు సంవత్సరంకన్న యీ సంవత్సరంలో మన యూనియన్ సభ్యత్వం 2,300 వరకు పెరిగింది.

ఈ సంవత్సరకాలంలో మన యూనియన్ కార్య నిర్వాహకవర్గ సమావేశాలు 3, ఆఫీసు బేరర్లసమావేశాలు 2, కృష్ణాగుంటూరుజిల్లాల ప్రతినిధుల సమావేశాలు2 జరిగాయి. యూనియన్ కేంద్రఆఫీసునుండి వివిధ సమస్యలపై సూచనలుయిస్తూ 16 సర్క్యులర్లు యీ సంవత్సరకాలంలో పంపబడ్డాయి. వాటిలో కార్మికుల నెదుర్కొంటున్న సమస్యలు వాటిపై సూచనలు తెలియచేయబడ్డాయి. అలాగే నిర్మాణాన్ని బ్రాంచి ఆఫీసుల కర్తవ్యాలను తెలిపేవిగాకూడా వున్నాయి.

22-2-60 న మేనేజిమెంటుయొక్క రిట్రెంచిమెంటు విధానానికి వ్యతిరేకంగా కోర్కెలదినం అన్ని బ్రాంచీలలోను జరిపాం. అలాగే ఎ. ఐ. టి. యు. సి. పిలుపునందుకొని 1960 ఏప్రిల్ 3 నుండి 10 వరకు యిండియన్ లేబర్ కాన్ఫరెన్సు నిర్ణయాల అమలుకు ఆందోళన వారం జరిపాం.

హైద్రాబాదులో ప్రాగాటూల్స్ కార్మికనాయకుడు దాసు హత్య చేయబడ్డప్పుడు అతని కుటుంబానికి రు. 100/- లు. కేంద్రప్రభుత్వోద్యోగులు సమ్మెచేసినపుడు వారికి డిఫెన్సు నిధికి రు. 100/- లు విరాళంగా యిచ్చాం.

గుంటూరు బ్రాంచి కార్యదర్శి శ్రీ బ్రహ్మం దీర్ఘవ్యాధిగ్రస్తు

దయిన సందర్భంలో అతని వైద్య సౌకర్యం నిమిత్తం రు. 50/- లు యిచ్చాం.

అనవర్తి బ్రాంచి లైబ్రరీ రీడింగురూము భవనాన్ని పూర్తి చేసింది. దీనికితోడ్పడిన మానేజిమెంటుకు ధన్యవాదాలు. కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ యేర్పాటుచేసి సభ్యులకు అప్పులిస్తూ సహాయపడుతోంది.

ఈ కాలంలో ఏరియా ఫండునుండి వరుచూరులో యిండ్లు కాలిపోయిన 11మంది కార్మికులకు 1100/- లు. రాజమండ్రిలో జబ్బుచేసిన ఒక కార్మికునికి రు. 200/- లు మానేజిమెంటువారు యివ్వడం జరిగింది. అందులకు వారికి అభినందనాలు. అలాగే గొల్లపూడిలో చర్చి రిపేర్లకు రు. 5000/- లు వసూలుచేసి యిచ్చినందులకు బడిపిల్లలకు పుస్తకాలు పలకలు కొనియివ్వడానికి రు. 200/- లు స్వయంగా యిచ్చిన శ్రీ రామానందరావుగారికి అభినందనాలు.

ఈ కాలంలో గుంటూరులో అఖిలభారత పొగాకు సదస్సు జరిగింది. దీనిలో పొగాకు ఎగుమతి దార్లసమస్యలను గురించి మాత్రం చరించడం జరిగింది, అంతేగాని యీ వ్యాపారానికి మూలకారకులగు రైతులయొక్క గాని, కార్మికుల యొక్క గాని సమస్యలు చర్చించక పోవడం చాలా శోచనీయం. ప్రభుత్వంయొక్క, యీ సదస్సు అర్గనైజర్లయొక్క సంకుచిత దృష్టికి యిది ప్రబల నిదర్శనం.

మన యూనియన్ ప్రతినిధులు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ మహాసభలో (జనవరి 5 నుండి 12 వరకు కోయంబత్తూరు వెళ్ళి) శ్రీ కె. యల్. నరసింహం, శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ, శ్రీ ధర్మారెడ్డి(అనపర్తి) శ్రీటి. సుబ్బారావు, శ్రీయస్. గనిరాజు, శ్రీకె. సత్యనారా (విజదవోలు) శ్రీ ఏడుకొండలు (పోలవరం) శ్రీ యం. మంగయ్య (గొల్లపూడి) శ్రీ బి. లక్ష్మయ్య (త్రోవగుంట) గారలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు

ఈ కాలంలో అదనంగావున్న పురుషకార్మికులచేత పనిచేయించడానికి మేనేజిమెంటు అంగీకరించనందున, వారి స్థానే కొవ్వూరులో 73 మందిని, నిడదవోలులో 113 మందిని, రాజమండ్రిలో 58 మందిని, యూనియన్ కోరికపై బదిలీలు పెట్టుకున్నారు. అలాగే యీ సీజన్‌లో రిటైర్ అయే వారి స్థానే కొవ్వూరులో 11 మందిని, రాజమండ్రిలో 10 మందిని పనిలో పెట్టించాం. తొలగించబడ్డ వారికి సర్వీసు గ్రాట్యూటీ లభించింది. కొమ్మూరులో పనులు లేవన్న 13 మంది మగ కార్మికులకు మన బ్రాంచి కృషివల్ల నాటు సీజన్‌లో పనులు లభించాయి.

చిలకలూరి పేటలో గతంలో తొలగించబడ్డ (సర్వీస్ గండిపడ్డ) 30 మంది మగ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు యిప్పించగలిగాం.

1959 లో కొనుగోలు పూర్తిగా బందుచేసి మూసి వేస్తామన్న మంగళగిరి డిపోను యూనియన్ కృషివల్ల తిరిగి పనిచేయించడం వల్ల అచటి కార్మికులకు పని లభ్యమయింది. కోటిపల్లిలో తొలగించబడ్డ వారిలో బనవల్లిలో 30 మంది, కొత్తపేటలో 20 మందికి మాత్రం యూనియన్ కృషివల్ల పనులు లభించాయి.

గొల్లపూడిలో కాంటీనులో పనిచేసే శ్రీ వెంకయ్యకు, కాంపౌండరుకు, ప్రభుత్వ లేబర్ కాలనీలో యిళ్ళు మొదట నిరాకరించబడ్డాయి, తిరిగి యూనియన్ కేంద్రఆఫీస్ కృషివల్ల వారికి యిళ్ళు యివ్వడం జరిగింది.

ఇట్టి సమస్యలు కొన్ని పరిష్కారమయినా, కార్మికులను చికాకుపరిచే కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల, కార్మికులలో అసంతృప్తి పెరిగి ఆందోళన చెందుతున్నారు.

సర్వవరం నారుమళ్ళ నుండి తొలగించబడ్డ కార్మికులకు 11 సంవత్సరాలు సర్వీసు ఉన్నా, వారికి రిట్రెంచిమెంటు కాంపెన్‌సేషన్ యివ్వలేదు.

కొన్ని డిపోలలో గ్రేడింగు, స్టెమ్మింగ్, ప్యాకింగులు వేరు వేరుగా వుండడంవల్ల ఒక పనికి రోజులుతగ్గి, మరొకపనికి రోజులు

పెరగడ వల్ల చాలా సంవత్సరాలు సర్వీసు ఉన్నవారికికూడా తక్కువ రోజులు పని లభించడం, కొద్దిసంవత్సరాల సర్వీసుగలవారికి ఎక్కువ రోజులు పనిలభించడం జరిగింది. ఇట్టిచోట కొందరి కార్మికులలో తీవ్ర అసంతృప్తివుంది. బ్లూప్రింటులు మార్చాలనే కోర్కెకూడా వ్యక్తమవుతోంది.

సర్వసాధారణంగా డిపోలు మూతపడడం, పనిరోజులు తగ్గుతుండడం. పనిభారం పెరుగుతుండడం, కార్మికులతో ఏపనిచేయిస్తుంటే ఆ డెజిగ్నేషన్ కొంతమందికి యివ్వకపోవడం, సీజనల్ కార్మికులను పర్మనెంటు చేయకపోవడం, చాలా సంవత్సరాలు సర్వీసుఉండి అర్హత గలవారికికూడా ప్రమోషనులు యివ్వకపోవడం, మొదలగు సమస్యలు బదిలీలుపెట్టే సమస్య, తదితర వ్యక్తిగత సమస్యలు కార్మికులలో ఆందోళన కలిగిస్తున్నాయి.

ఫ్యాక్టరీలలోనూ, డిపోలలోనూకూడా ఉత్పత్తి పెరుగుతున్నా పనిరోజులు తరుగుతున్నాయి. ఉదా॥ పోలవరంలో 1958 లో 15 లక్షల పౌనుల పొగాకుకొంటే 63 రోజులు పనివుంటే, 1960 లో 16¼ లక్షల పౌనులుకొంటే పనిరోజులు 50 కి తగ్గాయి.

అనపర్తిలో 1 కోటి పౌనులు పొగాకుకు 18 వారాలు పనిఉంటే 1 కోటి 40 లక్షల పౌనుల పొగాకుకు 10 వారాలు మాత్రమే పని యిచ్చారు. ఈవిధంగా పనిపెరుగుతున్నా రోజులు తగ్గుతున్నాయి.

## అగ్రిమెంటు

లోగర అగ్రిమెంటు అంతంకావడంతో, పైన పేర్కొన్న కార్మికుల సమస్యలదృష్ట్యా, ప్రతి బ్రాంచి అచటి కార్మికులతో సంప్రదించి పంపిన సూచనలను పురస్కరించుకొని మన యూనియన్ 29-3-60 న మానేజిమెంటుకు మెమోరాండం యిచ్చింది.

ఈ మెమోరాండంపై 1960 మే 3వ తేదీనుండి 6 వ తేదీవరకు చీరాలలో చర్చలు జరిగాయి. మనయూనియన్ కార్యవర్గం ఏపూట కాపూట సమావేశమౌతూ యూనియన్ ప్రతినిధులకు మానేజిమెంటుతో

జరిపే సంభాషణలకు సూచనలిస్తూనే వున్నారు. ఈచర్చల అనంతరం 7-5-1960 న అగ్రిమెంటుపై కార్యవర్గం అనుమతితో యూనియన్ ప్రతినిధులు సంతకం పెట్టడం జరిగింది.

ఈ అగ్రిమెంటు మన యూనియన్. చీరాలయూనియన్ జాయింటుగానే చేసుకోవడం జరిగింది. మన యూనియన్ ప్రతినిధులు స్టాఫ్ అసోసియేషన్ నాయకులతో చర్చించి వారితోకూడా కలిపే మానేజిమెంటుతో మాట్లాడి అగ్రిమెంటు చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినా వారు సహకరించనందున, ఆవిధంగా జరగలేదు.

❋

# అగ్రిమెంటు వివరాలు

| మూలవేతనం | పాతరేటు | కొత్తరేటు |
|---|---|---|
| డిపోలతో జనరల్ వర్కర్సు పురుషులకు | | |
| స్త్రీ మేస్త్రీలకు — డి. డి. ఆర్ 1 — | 1.15 - .03 - 1.45 | 1.24 - .03 - 1.54 |
| డిటో. స్త్రీలకు — డిటో. | 1.05 - .08 - 1.35 | 1.14 - .03 - 1.44 |
| మేస్త్రీలు, వర్కర్లు, కుక్స్. రెండవ తరగతి వడ్రంగులు, తాపీవారు, పెయింటర్లు, టాగ్‌రైటర్లు, - డి. డి. ఆర్. 2 — | 1.35 - .06 - 2.55 | 1.44 - .06 - 2.64 |
| ఒకటవ తరగతి వడ్రంగులు, తాపీవారు - డి. డి. ఆర్. 3 - | 1.65 - .06 - 1.19<br>-.09 - 3.00 | 1.74 - .06 - 2.28<br>-.09 - 3.09 |
| పురుషులకు యఫ్. డి. ఆర్. 1 | 1.15 - .03 - 1.90 | 1.24 - .03 - 1.99 |
| స్త్రీలకు. డిటో. | 1.05 - .03 - 1.80 | 1.14 - .03 - 1.89 |
| బెవిలింగ్ మెషిన్ ఆపరేటరు, సర్క్యులర్ సా ఆపరేటర్, ప్లానింగ్ మెషిన్ ఆపరేటర్, వైర్ స్ట్రెచింగ్ మెషిన్ ఆపరేటర్, హాఫ్ స్ట్రెచింగ్ మెషిన్ ఆపరేటర్, బాండ్‌సా ఆపరేటర్, మేస్త్రీలు, స్కేల్‌మన్ మార్కర్సు, ట్రక్ ఫిట్సరైటర్, రెండవ తరగతి కార్పెంటర్లు, సీలర్లు, కాంటాన్ కుక్సు, టీ మేకర్సు స్టేమ్‌పెయర్సు, చెక్కర్స్, — యఫ్. డి. ఆర్. 2 | 1.50 - .06 - 2.70 | 1.59 - .06 - 2.79 |
| ఇంజనీరింగువర్కర్సు — ఇ. డి. ఆర్. 12. | 1.15 - .03 - 1.90 | 1.24 - .03 - 1.99 |

కొత్తస్కేల్సు ప్రకారం ప్రారంభ వేతనం, అంత్య వేతనం లలో రోజుకు 0-09 నయాపైసలు పెరగడమే కాక అగ్రిమెంటు లేదీన ఏ రేటు తీస్తున్న వారికైనా 0-09 పెరిగింది.

అధిక ధరల అలవెన్సు:- గత అగ్రిమెంటు ప్రకారం ఏలూరు జీవన వ్యయ సూచి 512 పాయింట్లవద్ద కరువు భత్యంలో పెంపకం అపు చేయబడింది, కాని యీ అగ్రిమెంటు ప్రకారం 534 పాయింట్ల వరకు పెంపుదల వచ్చింది.

513 నుండి 523 వరకు 1.82

524 -- 534 -- 1.87 రోజుకు అలవెన్సు లభిస్తుంది.

పీస్ రేట్లు:- పై పెంపుదలల ననుసరించి పీస్ రేట్లును సవరించ బడతాయి.

సీజనల్ వాచ్ మెన్ కు:- 0-06 టెంపరరీ అలవెన్సు దుస్తులు యివ్వ బడతాయి.

బోనస్:- బోనసు ప్రతి కార్మికుడు సంవత్సరం-లేక సీజనులో సంపాదించే మూల వేతనంలో నాల్గవవంతు బోనసుగా వస్తుంది. యీ బోనసు 1963 సీజనుకు కూడా లభిస్తుంది.

వైద్య సౌకర్యాలు:- పార్టుటైమ్ లేడీ డాక్టర్లు నియమించ బడతారు. దీర్ఘ, జీర్ణవ్యాధుల పరీక్షల ఖర్చులు, కళ్ళజబ్బులు, ఎక్సురే వగైరా పరీక్షల ఖర్చులు మేనేజిమెంటు భరిస్తుంది. రాజమండ్రి, మంగళ గిరి శానిటోరియంలలో క్షయ రోగులకు బెడ్స్ మేనేజిమెంటు ఖర్చుపై కేటాయించ బడతాయి. మందులసప్లయి సక్రమంగా వుంటుంది.

ప్రసూతి సౌకర్యం:- స్త్రీ కార్మికులకు ప్రసూతి శలవు రోజుల్లో రోజుకు 0-75 న. పైసలు బదులు రు. 1- యివ్వబడుతుంది.

సంక్షేమనిధి:- కార్మికుల ఉపయోగార్థం "ఏరియా ఫండ్" అనేపేరుతో లక్ష రూపాయలనిధి యేర్పరుస్తారు. దీనినుండి గృహదహనాలు.

వరదలు, వగైరా కష్ట నష్టాల సమయంలో కార్మికులకు సహాయం చేస్తారు.

కాంట్రాక్టు పద్ధతి:- 1958లో "ఏయే డిపో"లలో నాన్‌సీజన్ పనులు ఏఏ పద్ధతులతో చేయిస్తే ఆ పద్ధతులే యికమీదట అమలులో వుంటాయి యీ అగ్రిమెంటు కాలంలో.

ఉద్యోగభద్రత:- ఈఅగ్రిమెంటుకాలంలో డిపోలను మూసివేయడం గాని కార్మికులను తగ్గించడంగాని ఉండదు.

వర్కులోడ్:– ఫ్యాక్టరీలలో వర్కులోడ్ పెరిగినందున, యీ విషయంలో విచారణ జరిపి వర్కులోడ్ పెరిగినచోట్ల తగ్గించడం జరుగుతుంది.

తొలగించబడిన వారు:- మంగళగిరిలో శ్రీ సుబ్బయ్యను, చీరాలలో శ్రీ రాఘవులకు తిరిగి ఉద్యోగం యిస్తారు.

క్రెడిట్ సొసైటీలు :- అనపర్తి సొసైటికి రు. 10,000 విరాళం 75,000 వడ్డీలేని అప్పు మేనేజిమెంటు యిస్తుంది.

ఈ అగ్రిమెంటు మూడు సంవత్సరాలు 4-5-1960 నుండి అమలులో వుంటుంది.

ఈ అగ్రిమెంటు వేతనాలపెంపుదల తదితర సౌకర్యములుసంపాదించాం. ఈ మూడు సంవత్సరములు కార్మికుల సంఖ్య తగ్గించకుండా డిపోలు మూయకుండా గ్యారంటీ సంపాదించాం–డెజిగ్నేషనులు ఇవ్వడం పెర్మనెంటు చేయడం, ప్రమోషనులు తరువాత పరిశీలిస్తామన్నారు.

సంప్రతింపులు సమయంలో కలిసిరాకపోయినా అగ్రిమెంటు చేసుకున్న అనంతరం స్టాఫ్ ఎసోసియేషన్‌లో కొందరు మనపై దుష్ప్రచారం ప్రారంభించారు. కార్మికులకు నష్టం చేశామని తరువు ధత్యానికి తాము సేవింగుకు అంగీకరిస్తూనే మనం అంగీకరించడం తప్పని మనం ఒక్కరికి న్యాయం చేయించలేక పోయామనే వాదనలుతెచ్చి కార్మికులను గందరగోళ పరచ చూశారు. దానికి కార్మికులు బ్రాంచి కార్యకర్తలు

గుత సమాధానం ఇచ్చారు. మనం చేసుకున్న అగ్రిమెంటును కార్మికులంతా బలపరిచారు.

## హార్డ్ కోర్

డెజిగ్నేషనులు, పర్మనెంటు చేయుట ప్రమోషనులు సమస్యపై 10-12-69 వ తేదీని మన యూనియన్ ప్రతినిధులు చీరాలలో మానేజిమెంటుతో సంప్రతింపులు జరిపారు. వీటన్నిటికి బదులుగా మానేజిమెంటు ఫ్యాక్టరీలలోనూ, డిపోలలోనూ. నాన్ సీజనల్ "బి" క్లాస్ వర్కర్ల వివిధ డిపార్టుమెంట్లలో నేడున్నవారి సంఖ్యలు వారికి కావలసిన వారి సంఖ్యలూ చూపే స్టేట్ మెంట్లు తయారుచేసియిచ్చారు. వాటిలో వారికి కావలసిన వారికన్న నేడున్న వారి సంఖ్యే అదనంగా వున్నదని చూపించారు. అందువల్ల వారికి కావలసిన వారి సంఖ్యలో కోతలు ఏర్పడితే తప్ప ఎవరిని బాధ పరిచే సమస్యగాని, ప్రమోషన్ యిచ్చే సమస్యగాని లేదన్నారు. అయితే ఆ స్టేట్ మెంట్లు అధ్యయనంచేసి ప్రతి డిపోలోనూ ఉన్న పరిస్థితుల దృష్ట్యా బ్రాంచి కమిటీలు ఆ లెక్కలపై తమ అభిప్రాయాలను తెల్పమని కోరడం జరిగింది. పిమ్మట దానిపై మానేజిమెంటుతో చర్చలుజరపడం సాధ్యమౌవుతుంది. ఆ స్టేట్ మెంట్లు అచ్చువేయించి బ్రాంచి కమిటీల కివ్వడమే కాక మహాసభ ప్రతినిధులకు కూడా యివ్వడం జరిగింది.

## కనీస వేతనాలు

ఐ. ఎల్. టి. డి. కంపెనీమినహా యితర పుగాకు కంపెనీలలో కార్మికుల వేతనాలు చాలా తక్కువగా వున్నందున పుగాకు కార్మికుల ఆందోళన ఫలితంగా ప్రదేశ్ ప్రభుత్వం కనీస వేతనాల కమిటీని నియమించింది. ఆ కమిటీలో మన యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బాలాజీ దాస్, కార్యవర్గ సభ్యులు శ్రీ మల్లయ్య లింగంగార్లు తదితరులు కార్మిక ప్రతినిధులుగా వున్నారు.

ఈ కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం కనీస వేతనా

బోర్డుకూడా ఆమోదించి అప్పుడే 8 మాసాలు అయినా ప్రభుత్వంయింత వరకు వాటిని ప్రకటించి అమలు జరపక పోవడం చాలా దారుణంగా వుంది. యజమానుల వత్తిడికిలొంగి యీ విధంగా చేస్తున్నట్లు వదంతులు బయలు దేరాయి. అందువల్ల వీటిని అమలు జరిపించు కోవడానికి తీవ్ర కృషి చెయాల్సి వుంది.

## ఐ. ఎన్. టి. యు. సి. విచ్ఛిన్న చర్యలు

మన యూనియన్ పుగాకు పరిశ్రమలో బలమైనదిగా వుండి మానేజిమెంటు గుర్తింపు పొంది వుండడం సహించలేని జాతీయ ట్రేడ్ యూనియన్‌వారు, యీ కార్మికులను చీల్చే దురుద్దేశ్యంతో తమ అద్వర్యాన ఒక పోటీ సంఘాన్ని రిజిష్టరు చేయించారు, ప్రభుత్వం యొక్క అండతో దానిని బలవర్చ చూస్తున్నారు. కాని కార్మికుల ప్రయోజనాలు కాపాడ బడాలంటే ఐక్యతయొక్క అవసరాన్ని గుర్తించిన ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మికులు, జాతీయ ట్రేడ్ యూనియన్‌వారి మోసానికి లొంగక కార్మికులలో ఐక్యతను కాపాడరు.

## అఖిల భారత పుగాకు పనివారల ఫెడరేషన్

మన యూనియన్ ఆఖిల భారత పుగాకు పనివారల ఫెడరేషన్‌కు కూడా అనుబంధించబడి వున్నది. 1959 జనవరిలో యీ ఫెడరేషన్ మహాసభ కలకత్తాలో జరిగినపుడు శ్రీ అఖిలేశ్వర ప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంటే, ఆ సభానంతరం యీ ఎన్నికతో చేర్పించిన కొంతమంది ప్రత్యేకంగా సమావేశమై వేరొక కమిటీని కార్యదర్శిని ఎన్నుకున్నారు. వీరిలో ఐక్యత కొని వచ్చుటకు మన యూనియన్ ప్రతినిధులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు ఈ ఫెడరేషన్ రెండుగా చీలిపోయింది, ఈ పరిస్థితిలో దేశాంత పుగాకు గుత్త పెట్టుబడిదారీ సంస్థ అయిన యింపీరియల్ టుబాకో కంపెనీ యిండియన్ లేబర్ కాన్ఫరెన్సు నిర్ణయాల ప్రకారం క్రమశిక్షణ ప్రణాళికను అంగీకరించికూడా. దానికి భిన్నంగా శ్రీఅఖిళ్వర ప్రసాద్ తొలగింపు సరికాదని ట్రిబ్యునల్

తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. అదేవిధంగా బొంబాయి ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుపై కూడా కంపెనీవారు అప్పీలు చేసినట్లు తెలుస్తోంది.

ఈ పరిస్థితులలో దేశంలో పొగాకు పరిశ్రమలోని కార్మికుల హక్కులు కాపాడానికి ఒక బలీయమైన దేశ వ్యాపిత సంస్థయొక్క అవసరం ఎంతైనావుంది. అందువల్ల యీ ఫెడరేషన్‌లో చీలికను తొలగించి ఐక్యకేంద్ర ఫెడరేషన్ నిర్మాణానికి మనయూనియన్ చొరవతో కృషి చేయవలసి యున్నది.

వివాదాలను వెంట వెంటనే తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ కార్మికుల వర్గ రాజకీయ చైతన్య స్థాయిని పెంచి వారిలోగట్టి ఐక్యతను నిర్మించాలి. కార్మికులకు రాత్రి పాఠశాలలను నడపాలి.

ఇంతే కాదు స్థానిక కార్యకర్తల కార్యకలాపాలను కేంద్ర ఆఫీసు బేరర్లు పరిశీలిస్తూ వారికి తగు సహాయం చేస్తూవుండాలి. ఎవరిలోనైనా పెడధోరణులు ఏర్పడితే వెంటనే సవరించాలి, కేంద్ర ఆఫీసుకు తెలుపాలి.

ఈ మధ్య టంగుటూరులో బ్రాంచి కార్యదర్శి కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటుకని రు. 6000/—లు వసూలుచేసి, అపహరించబోతే చివరకు పెద్ద ప్రయత్నం చేసి రు. 5000/– లకు పైగా తిరిగి రాబట్టి కార్మికులకు పంచవలసి వచ్చిన సంగతి మీ కందరకు తెలుసు.

ఇక మానేజిమెంటుతో రోజు వారీ వచ్చే సమస్యల విషయంలో పరిష్కారానికి ఏర్పాటు చేయబడ్డ గ్రీవెన్సు ప్రొసీజరును ఖచ్చితంగా అమలు జరిపించాలి.

వర్క్సు కమిటీలు పనిచేసేలాగున చూసి వాటి ద్వారా పరిష్కారమయే సమస్యలను పరిష్కరించాలి.

ఏరియా ఫండు కమిటీల ద్వారా అర్హులగు కార్మికులకు తోడ్పడానికి కృషిచేయాలి.

ఈ అన్ని కమిటీల ద్వారా కార్మికులకు కల్గుతున్న మేలుగాని,

లేక నష్టంగాని, వాటి అనుభవాలతోసహా యూనియన్ కేంద్ర ఆఫీసుకు తెలిపి ఆఫీసు సలహాలను పొందుతుండాలి.

# నిర్మాణ సమస్యలు

మన యూనియన్ సభ్యత్వాన్ని తగ్గించడానికి తత్ఫలితంగా ఏ. ఐ. టి. యు. సి. బలాన్ని ఆంధ్రలో తగ్గించి వేయడానికి, మన సభ్యత్వాన్ని వెరిఫికేషన్ ప్రతి సంవత్సరం తీవ్రతరంచేయబడుతోంది. అందువల్ల యీ సంవత్సరకాలంలో బ్రాంచి ఆఫీసుల, రికార్డుల, అక్కౌంట్ల సక్రమనిర్వహణకు సంబంధించిన సూచనలతో అనేక సర్క్యులర్లు పంపడం జరిగింది. వాటిని యింకా జాగ్రత్తతో అమలు జరపని బ్రాంచీలు కొన్ని వున్నాయి, వారు వెంటనే తమ పద్ధతులను సరిచేసుకోకపోతే కేంద్రసంస్థలనే నష్ట పరచిన వారవుతారు. ఈ హెచ్చరికను పాటిస్తారని ఆశిస్తున్నాం.

ఇక ఆంధ్రలో మన యూనియన్‌ను చీల్చడానికి ప్రభుత్వ అండతో ఐ. ఎన్. టి. యు. సి. కాచుకుని వుంది. అప్పుడప్పుడు కార్మికులలో తమ స్వకార్యం నెరవేర లేదని ఆవేదన పడేవారిని లేక ఇంటి వద్ద స్వంతవ్యవహారాలలో వారిమధ్యనైనా వివాదాలు వస్తే వాటిని పురస్కరించుకుని కొందరిని చీల్చదీయాలనే కుట్రలు వారు పన్నుతున్నారు. అందువల్ల మన బ్రాంచి కార్యకర్తలు, కేంద్రకార్య నిర్వాహక వర్గ సభ్యులు, ఆఫీసు బేరర్లు తమ తమ ప్రాంతాలలో కార్మికులలో, వారి సమస్యల యెడల యూనియన్ చేస్తున్న కృషిని నిర్విరామంగా ప్రచారం చేస్తూ, కార్మికుల మధ్యవచ్చే తగాయిదాలు పరిష్కరించాలి.

## సభ్యత్వ రుసుం

భారత ప్రభుత్వం రిజిష్టరు అయిన కార్మిక సంఘాల సభ్యత్వ రుసుం సంవత్సరానికి రు. 3/— వుండాలని చట్టం ప్యాసుచేసింది. దీని నుండి సీజనల్ కార్మికులను కూడా మినహాయించ లేదు--మన ప్రతి

తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. అదేవిధంగా బొంబాయి ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుపై కూడా కంపెనీవారు అపీలు చేసినట్లు తెలుస్తోంది.

ఈ పరిస్థితులలో దేశంలో పుగాకు పరిశ్రమలోని కార్మికులు హక్కులు కాపాడానికి ఒక బలీయమైన దేశ వ్యాపిత సంస్థయొక్క అవసరం ఎంతైనావుంది. అందువల్ల యీ ఫెడరేషన్‌లో చీలికను తొలగించి ఐక్యకేంద్ర ఫెడరేషన్ నిర్మాణానికి మనయూనియన్ చొరవతో కృషి చేయవలసి యున్నది.

వివాదాలను వెంట వెంటనే తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ కార్మికుల వర్గ రాజకీయ చైతన్య స్థాయిని పెంచి వారిలోగట్టి ఐక్యతను నిర్మించాలి. కార్మికులకు రాత్రి పాఠశాలలను నడపాలి.

ఇంతే కాదు స్థానిక కార్యకర్తల కార్యకలాపాలను కేంద్ర ఆఫీసు బేరర్లు పరిశీలిస్తూ వారికి తగు సహాయం చేస్తూవుండాలి, ఎవరిలోనైనా పెడధోరణులు ఏర్పడితే వెంటనే సవరించాలి, కేంద్ర ఆఫీసుకు తెలపాలి.

ఈ మధ్య టంగుటూరులో బ్రాంచి కార్యదర్శి కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటుకని రు. 6000/—లు వసూలుచేసి, అపహరించబోతే చివరకు పెద్ద ప్రయత్నం చేసి రు. 5000/ – లకు పైగా తిరిగి రాబట్టి కార్మికులకు పంచవలసి వచ్చిన సంగతి మీ కందరకు తెలుసు.

ఇక మానేజిమెంటుతో రోజు వారీ వచ్చే సమస్యల విషయంలో పరిష్కారానికి ఏర్పాటు చేయబడ్డ గ్రీవెన్సు ప్రొసీజరును ఇచ్ఛికంగా అమలు జరిపించాలి.

వర్క్స్ కమిటీలు పనిచేసేలాగున చూసి వాటి ద్వారా పరిష్కారమయే సమస్యలను పరిష్కరించాలి.

ఏరియా ఫండు కమిటీల ద్వారా అర్హులగు కార్మికులకు తోడ్పడ్డానికి కృషిచేయాలి.

ఈ అన్ని కమిటీల ద్వారా కార్మికులకు కలుగుతున్న మేలుగాని,

లేక నష్టంగాని, వాటి అనుభవాలతోసహా యూనియన్ కేంద్ర ఆఫీసుకు తెలిపి ఆఫీసు సలహాలను పొందుతుండాలి.

# నిర్మాణ సమస్యలు

మన యూనియన్ సభ్యత్వాన్ని తగ్గించడానికి తత్ఫలితంగా ఏ. ఐ. టి. యు. సి. బలాన్ని ఆంధ్రలో తగ్గించి వేయడానికి, మన సభ్యత్వాన్ని వెరిఫికేషన్ ప్రతి సంవత్సరం తీవ్రతరంచేయబడుతోంది. అందువల్ల యీ సంవత్సరకాలంలో బ్రాంచి ఆఫీసుల, రికార్డుల, అక్కౌంట్ల సక్రమనిర్వహణకు సంబంధించిన సూచనలతో అనేక సర్క్యులర్లు పంపడం జరిగింది. వాటిని యింకా జాగ్రత్తతో అమలు జరపని బ్రాంచీలు కొన్ని వున్నాయి, వారు వెంటనే తమ పద్ధతులను సరిచేసుకోకపోతే కేంద్రసంస్థలనే నష్ట పరచిన వారవుతారు. ఈ హెచ్చరికను పాటిస్తారని ఆశిస్తున్నాం,

ఇక ఆంధ్రలో మన యూనియన్‌ను చీల్చడానికి ప్రభుత్వ అండతో ఐ. ఎన్. టి. యు. సి. కాచుకుని వుంది. అప్పుడప్పుడు కార్మికులలో తమ స్వకార్యం నెరవేర లేదని ఆవేదన పడేవారిని లేక ఇంటి వద్ద స్వంతవ్యవహారాలలో వారిమధ్యనైనా వివాదాలు వస్తే వాటిని పురస్కరించుకుని కొందరిని చీలదీయాలనే కుట్రలు వారు పన్నుతున్నారు, అందువల్ల మన బ్రాంచి కార్యకర్తలు, కేంద్రకార్య నిర్వాహక వర్గ సభ్యులు, ఆఫీసు బేరర్లు తమ తమ ప్రాంతాలలో కార్మికులలో, వారి సమస్యల యెడల యూనియన్ చేస్తున్న కృషిని విర్విరామంగా ప్రచారం చేస్తూ, కార్మికుల మధ్యవచ్చే తగాయిదాలు పరిష్కరించాలి.

## సభ్యత్వ రుసుం

భారత ప్రభుత్వం రిజిష్టరు అయిన కార్మిక సంఘాల సభ్యత్వ రుసుం సంవత్సరానికి రు. ౩/— వుండాలని చట్టం ప్యాసుచేసింది. దీని నుండి సీజనల్ కార్మికులను కూడా మినహాయించ లేదు--మన ప్రతి

6. భారతదేశమంతటి పుగాకు పరిశ్రమలోని ఐక్యపరచి పుగాకు గుత్త పెట్టుబడిదారీ సంస్థనుండి కార్మికుల హక్కుల కాపాడడానికి ఏర్పడిన అఖిలభారత పుగాకు పనివారల సమస్యలో యీమధ్య చీలికలు యేర్పడ్డం పట్ల యీమహాసభ తన విచారాన్ని వెల్లడిస్తూ, ఆ సమస్యను తిరిగి ఐక్యపరచి పటిష్ఠంగా నిర్మించడానికి ఆం. ప్ర. ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ కృషిచేయాలని యీ మహాసభ ఆదేశిస్తోంది. అఖిలభారత పుగాకు పనివారల సమాజ నాయకులు త్వరలో అన్ని యూనియన్ నాయకులను ఆహ్వానిస్తూ ప్రత్యేక మహాసభకు పిలువవలసిందిగా యీ మహాసభ కోరుతోంది.

7. జీవితావసర వస్తువుల ధరలు రోజారోజుకూ పెరుగుతుండడం వలన కార్మికుల జీవితాలు దుర్భరంగా తయారవుతున్నాయి. ముఖ్యంగా సంవత్సరంలో కొద్దిమాసాలే పనివుండే సీజను కార్మికుల పరిస్థితులు మరీ అధ్వాన్నంగా వున్నాయి. అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార ధాన్యాలధరలను కంట్రోలుచేసి, చౌక డిపోలద్వారా వాటిని అమ్మించాలని యీ మహాసభ కోరుతోంది.

8. భారతదేశంలో జరుగనున్న ప్రపంచ శాంతిసమితి మహాసభ జయప్రదం కావాలని కోరుతూ, ఆ మహాసభ యిచ్చిన కార్యక్రమాన్ని ఈ యూనియన్ అమలు జరుపుతుందని ఈ మహాసభ తెలియజేస్తోంది. ఈ శాంతిసమితి మహాసభకు ఈ యూనియన్‌లో ప్రతినిధిని పంపాలని కూడా ఈ మహాసభ తీర్మానిస్తోంది.

## నిబంధనావళికి ఆమోదించబడ్డ సవరణలు

1. పేరు: 1వ నిబంధనలో యూనియన్ పేరులోవున్న "స్టేట్" అనే మాటను తొలగించి దాని స్థానే "ప్రదేశ్" అనేమాటను చేర్చాలి.

2. సభ్యత్వరుసుం: 5వ నిబంధనను ఈక్రింది విధంగా తిరిగివ్రాయాలి.

(అ) ప్రతి సామాన్య సభ్యుడు సంవత్సరానికి మూడు రూపాయలు సభ్యత్వ రుసుంగా యూనియన్‌కు చెల్లించాలి.

(ఆ) ఏప్రిల్ 1వ తేదీనుండి మార్చి 31 వరకు గల అధికార సంవత్సరానంతరం ఆరుమాసాలలోగా సభ్యత్వ రుసుం చెల్లించని సభ్యులు తమ సభ్యత్వాన్ని కోల్పోతారు. అట్టివారు తమ బకాయిలను చెల్లించినట్లయితే వారి సభ్యత్వాలను కేంద్ర కార్యవర్గం పునరుద్ధరించ వచ్చును.

(ఇ) ప్రతి బ్రాంచిలోని సభ్యులనుండి వసూలయిన సభ్యత్వ రుసుంలో బ్రాంచి నిర్వహణ ఖర్చుల నిమిత్తం 2/3 వంతులు బ్రాంచి కమిటీలకు ఇవ్వబడుతుంది.

3. యూనియన్ నిధులు: 10వ నిబంధనలో "అ" క్లాజులో కోశాధికారి అనేమాట తర్వాత "ప్రధాన కార్యదర్శుల" అనేమాటను, రు. 25 అనేమాట స్థానే "రు. 100" అనే మాటను చేర్చాలి.

4. యూనియన్ బ్రాంచీలు: 12వ రూలులో "ఉ" క్లాజును ఈ క్రింది విధంగా తిరిగి వ్రాయాలి,

"ప్రతి బ్రాంచియొక్క అక్కౌంట్లను కేంద్రనిర్వాహకవర్గంచే ప్రతి సంవత్సరం నియమించబడే ఆడిట్ కమిటీ సభ్యులచే ప్రతి సంవత్సరం ఆడిట్ చేయబడతాయి."

## 1-4-1960 నుండి 20-1-1961 వరకు
## కేంద్ర ఆఫీసు జమా-ఖర్చుల పట్టిక

| | జమ | ఖర్చులు |
|---|---|---|
| గతసంవత్సరపు నిల్వ | 529-02 | |
| సభ్యత్వ రుసుం కోటాలు | 6891-09 | |
| సభ్యత్వం రుసుం బకాయీల వసూళ్ళు | 482-50 | |
| బ్యాంకువడ్డీ | 54-37 | |
| పాత అప్పుల వసూళ్ళు | 28-12 | |

| | | |
|---|---|---|
| పాత అప్పులు తీర్చినవి | | 50-00 |
| బ్రాంచీలకు, వ్యక్తులకు యిచ్చిన అప్పులు | | 134-50 |
| ఆఫీసు బేరర్ల జీతాలు | | 1,130-00 |
| ఆఫీసు బేరర్ల జీతాలు ప్రయాణాది ఖర్చులు | | 740-48 |
| ఎస్టాబ్లిష్‌మెంటు (స్టాఫ్ జీతాలు ప్రయాణాలు వగైరా) ఖర్చులు | | 666-83 |
| ఆడిట్ ఫీ | | 100-0 |
| జబ్బు నిరుద్యోగ సౌకర్యాలు | | 50-00 |
| విద్యా, సాంఘిక సౌకర్యాలు | | 46-60 |
| అద్దెలు, పన్నులు, ఎలక్ట్రిసిటీ | | 351-00 |
| స్టేషనరీ | | 33-92 |
| ప్రింటింగ్, టైపింగ్, సైక్లోస్టయిలింగ్ | | 544-30 |
| పోస్టేజి | | 122-22 |
| అనుబంధ రుసుములు, లెవీలు | | 837-59 |
| విరాళాలు | | 200-00 |
| సస్పెన్స్ | | 55-00 |
| చిల్లర ఖర్చులు | | 51-41 |
| నిల్వ (బ్యాంకులో 2664-19) | 7955-01 | 5113-85 |
| (చేతిలో 176-97) | | 2841-16 |
| | 7955-01 | 7955-01 |

ముద్రబోయిన మంగయ్య,
కోశాధికారి, 20-1-61.

జోశ్యభట్ల సత్యనారాయణ,
కార్యదర్శి, 20-1-61

## 1959 - 60 సభ్యుల సంఖ్య

| | | | |
|---|---|---|---|
| 1. కాకినాడ | 12 | 13. గొల్లపూడి | 774 |
| 2. కొత్తపేట | 29 | 14. మంగళగిరి | 600 |
| 3. అనపర్తి | 1610 | 15. నంబూరు | 446 |
| 4. రాజమండ్రి | 1559 | 16. గుంటూరు | 746 |
| 5. తొర్రేడు | 291 | 17. తాడికొండ | 788 |
| 6. ముగ్గళ్ళ | 522 | 18. నత్తెనపల్లి | 319 |
| 7. భద్రాచలం | 251 | 19. చిలకలూరిపేట | 626 |
| 8. చర్ల | 210 | 20. కొమ్మూరు | 619 |
| 9. పోలవరం | 443 | 21. పరుచూరు | 976 |
| 10. ములకపల్లి | 480 | 22. మద్దిపాడు | 401 |
| 11. కొవ్వూరు | 1152 | 23. త్రోవగుంట | 1024 |
| 12. నిడదవోలు | 1465 | 24. టంగుటూరు | 727 |
| | | మొత్తం | 16,070 |

## మహాసభలో ఎన్నుకొనబడిన నూతన కార్యనిర్వాహకవర్గం

| | |
|---|---|
| అధ్యక్షులు | శ్రీ కె. యల్. నరసింహం (యం. పి) |
| ఉపాధ్యక్షులు | ,, జి. యస్. బాలాజీదాసు—రాజమండ్రి |
| | ,, గెద్దాడ సీతయ్య--అనపర్తి |
| | ,, బి. లక్ష్మయ్య - త్రోవగుంట |
| | ,, ఎస్. ఆంజనేయులు - విశాఖపట్నం |
| ప్రధాన కార్యదర్శి | ,, బోళ్ళభట్ల సత్యనారాయణ - విజయవాడ |
| కార్యదర్శులు | ,, కె. మల్లయ్యలింగం - గుంటూరు |
| | ,, జి. యస్. ఆర్. ఆంజనేయులు-కొమ్మూరు |
| | ,, మారెళ్ళ నరసింహారావు - కొవ్వూరు |

శ్రీ టి. సుబ్బారావు, నిడదవోలు

కోశాధికారి ,, యం. మంగయ్య - గొల్లపూడి

## కార్యనిర్వాహక వర్గం

| | |
|---|---|
| శ్రీ తాడి సత్యనారాయణరెడ్డి | అనపర్తి |
| ,, నతి కొండారెడ్డి | ,, |
| ,, కర్రి గంగిరెడ్డి | ,, |
| ,, వీణం నాగేశ్వరరావు | రాజమండ్రి |
| ,, సి. హెచ్. దేవదానం | ,, |
| శ్రీమతి బి. కాశమ్మ | ,, |
| శ్రీ పుటి నారాయణ మూర్తి | తొర్రేడు |
| ,, పాలం వీరాస్వామి | ముగ్గళ్ళ |
| ,, శేలా వెంకట నారాయణ | కొత్తపేట |
| ,, బి. చంద్రరావు | భద్రాచలం |
| ,, శీతారామయ్య | చర్ల |
| ,, వై. ఏడుకొండలు | పోలవరం |
| ,, గెద్దం సోమరాజు | మలకపల్లి |
| ,, సలాది పేర్రాజు | కొవ్వూరు |
| ,, పాతాళ లాల్‌సాహెబు | ,, |
| ,, యం. రామన్న | నిడదవోలు |
| ,, డి. వెంకట్రావు | ,, |
| ,, యస్. గవిరాజు | ,, |
| ,, జి. సుబ్బారావు | గొల్లపూడి |
| ,, యర్రగుంటల జాన్ | ,, |
| ,, దోనె వెంకటేశ్వర్లు | మంగళగిరి |

| | |
|---|---|
| శ్రీ పిల్లి ఏసుదాస్ | నంబూరు |
| ,, జి. బ్రహ్మం | గుంటూరు |
| ,, కట్టా జేమ్సు | ,, |
| ,, | తాడికొండ |
| ,, | ,, |
| ,, చి. రఫాయేల్ | సత్తెనపల్లి |
| ,, అంబటి ఆంజనే[illegible] | చిలకలూరిపేట |
| ,, ఎ. భ్రమరలింగం | కొమ్మూరు |
| ,, వరిగల బూశా | పర్చూరు |
| ,, చిటిమాల ఏలేషా | ,, |
| ,, బి. వెంకట సుబ్[illegible] | మద్దిపాడు |
| ,, తలతోటి గంగ[illegible] | బ్రోవగుంట |
| ,, మిరియాల దాల[illegible]య్య | టంగుటూరు |
| ,, బెల్లంకొండ వీర[illegible] | గుంటూరు |

## [illegible] ఆహ్వానితులు

| | |
|---|---|
| శ్రీమతి గెద్దాద మరి[illegible]త్త | అనపర్తి |
| ,, కోటే వీరమ్మ[illegible] | ,, |
| ,, సి. హెచ్. [illegible]హాయం | రాజమండ్రి |
| ,, | బ్రోవగుంట |
| ,, | పర్చూరు |
| ,, | చిలకలూరిపేట |
| ,, | తాడికొండ |

# ఆడిట్ కమిటీ

1. శ్రీ జి. యస్, ఆర్. అంజనేయులు — కొమ్మూరు
2. ,, బి. రఘాయేలు — సత్తెనపల్లి
3. ,, వి. నాగేశ్వరరావు — రాజమండ్రి

సవరణ-14 వ పేజీలో-"వివాదాలను" అనే మాటతో ప్రారంభమయే రెండవ పేరానుండి 15వ పేజీలో మొదటి రెండు పంక్తులవరకు 15 వ పేజీలో నిర్మాణసమస్యలు క్రింది. పరిష్కరించాలి అనేమాటతో అఖరయే తర్వాత చేర్చుకుని చదువుకోవాలి.

—0—

సోమేశ్వర ప్రింటింగు ప్రెస్, విజయవాద-2.

# మహాసభచే ఆమోదించబడ్డ జమా ఖర్చులు

## 1—4—1959 నుండి 31—3—1960 వరకు

యూనియన్ కేంద్ర, బ్రాంచీలయొక్క మొత్తపు జమాఖర్చులపట్టిక.

ఆడిట్ చేయించి ప్రభుత్వానికి పంపబడ్డది.

| జమలు | రు. న.పై. |
|---|---|
| గత సంవత్సరపు నిల్వ | 15,286.79 |
| సభ్యత్వ రుసుం | 16,070.00 |
| బ్రాంచి హెడ్డాఫీసుకు పంపిన మొత్తం | 5,154.50 |
| బ్యాంకు వడ్డీ | 02.11 |
| విరాళాలు | 2560 32 |
| అడ్వాన్సులు | 50.00 |
| అప్పులు | 274.87 |
| | 39,488 69 |

| ఖర్చులు | రు. న.పై. |
|---|---|
| ఆఫీసుబేరర్ల జీతాలు | 1,692.00 |
| ఆ. బే. ప్రయాణఖర్చులు | 4,902.96 |
| స్టాఫ్ జీతాలు | 1,516 00 |
| స్టాఫ్ ప్ర. ఖర్చులు | 143.40 |
| అద్దెలు పన్నులు | 808 11 |
| స్టేషనరీ | 187.19 |
| పోస్టేజి | 276.33 |
| ప్రింటింగు | 614.21 |
| అడ్వాన్సులు | 254.19 |
| అప్పులు | 1,046 09 |
| మీటింగు ఖర్చులు | 995.01 |
| చిల్లర ఖర్చులు | 254.77 |
| లైబ్రరీ | 89.13 |
| విరాళాలు | 602.00 |
| హెడ్డాఫీసుకిచ్చింది | 5,154.50 |
| ఆఫీసు నిర్మాణం, మరమ్మతులు | 2,708.16 |
| ఆడిటర్ ఫీ | 100.00 |
| అనుబంధరుసుం, లెవీలు | 510.00 |
| నిల్వ బ్యాంకులో, చేతుల్లో | 1,7544.54 |
| | 39 438 59 |

(సం.) ఎ. వి. నరసింహారావు

చార్టర్డ్ అకౌంటెంటు.

244

# ఆహార, పుగాకు పరిశ్రమల అంతర్జాతీయ తృతీయ మహాసభ

[1960 ఆగస్టు 27 నుండి 31 వరకు బుడాపెస్టులో]

# విజ్ఞప్తి - తీర్మానాలు

Appeal + Resolutions of Food + Tobacco TUI

వెల: 10 నయాపైసలు.

ANDHRA STATE I. L. T. D. CO. WORKERS' UNION
GOVERNORPET - VIJAYAWADA-2

★

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్, విజయవాడ.

ఆహార, పొగాకు తదితర ప్రాసెసు, పరిశ్రమలలోను, హోటళ్ళు మొదలగువాటిలోనూ పనిచేసే కార్మికుల అంతర్జాతీయ తృతీయ మహాసభ హంగేరియా ముఖ్యపట్టణమైన బుడాపెస్టు నగరంలో 1960 ఆగస్టు, 27 నుండి 31 వరకు జరిగింది. ఈ మహాసభ, యీ పరిశ్రమలలో పనిచేసే 36 దేశాలలోని 1 కోటి 5 లక్షల కార్మికుల ప్రతినిధులు యీసభలో పాల్గొన్నారు.

## మహాసభ విజ్ఞప్తి

ఈ పరిశ్రమలలో ప్రపంచంలోవున్న 1 కోటి 5 లక్షలమంది వివిధ జాతులు, మతాలు, రాజకీయాభిప్రాయములుగల కార్మికులకు యీ మహాసభ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, అమెరికా, మొదలగు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన మేమంతా స్నేహ వాతావరణంలో, యీ కార్మికుల జీవిత, పని పరిస్థితులు పోరాటాలు, ఆశయాలు మొదలగు వాటినిగురించి చర్చించాం. ఈ చర్చ సందర్భంలో ప్రపంచ శాంతిశక్తుల పురోగమనం, సోషలిస్టుదేశాల అభివృద్ధి, జాతీయ విముక్తి పోరాటాల విజయాలు, పెట్టుబడిదారీ దేశాల కార్మికవర్గ పోరాటాల తీవ్రతలను దృష్టి యందుంచుకున్నాము.

ప్రపంచమందలి వివిధజాతుల ప్రజలు, ప్రపంచాన్నంతా విధ్వంసం చేసే మహోక మారణయుద్ధాన్ని రాకుండా చేయడంద్వారా, సామ్రాజ్యవాదుల్ని నిరాయుధుల్ని చేసి తత్ఫలితంగా విడుదలకాబడ్డ ద్రవ్యశక్తుల్ని, ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానికాభివృద్ధికొరకు, యుద్ధ వ్యయాన్ని ముఖ్యంగా వెనుకబడ్డదేశాలలో ఆహార పొగాకు పరిశ్రమల అభివృద్ధికి వినియోగపడాలని కోరడాన్ని యీ మహాసభ అభినందించింది.

సామ్రాజ్యవాదులు నిరాయుధీకరణకు అంగీకరిస్తారనే భ్రమలుండరాదు. కార్మికులు ప్రజలు విడువకుండా సాగించే పోరాటంద్వారానే, యుద్ధకారకులగు సామ్రాజ్యవాదులు వెనుకకొట్టబడతారు. సామ్రాజ్యవాదులు శాంతి సహజీవనాన్ని వ్యతిరేకిస్తారని, వివిధదేశాల ప్రజల ఐక్యతే వారి యుద్ధప్రయత్నాలను దెబ్బకొట్టి శాంతిని నెలకొల్పుతుందని మనకు తెలుసు. క్యూబా, కాంగోలలోని ఘటనలే యిందుకు నిదర్శనాలు.

అందువల్ల యీ పరిశ్రమలలో పనిచేసే ప్రపంచమందలి స్త్రీ, పురుష కార్మికులంతా —

శాంతిసంరక్షణ, అంతర్జాతీయ ఉద్రిక్తతను తొలగించడంద్వారా శాంతియుత సహజీవనం - పూర్తి నిరాయుధీకరణ - విదేశాలలో మిలటరీ కేంద్రాలను తొలగించడం - అణు ఆయుధ పరీక్షలను నిషేధించడంకొరకూ —

జర్మనీ, జపాన్‌లలో మిలటరీతత్వం తలెత్తడానికి - అన్ని దేశాల మధ్య వ్యాపార వైజ్ఞానిక కార్యకలాపాలమధ్య వున్నట్టి నిషేధాలు, వివక్షతకు - చైనాను ఐక్యరాజ్యసమితి బయట ఉంచడానికి, వ్యతిరేకంగానూ పోరాడాల్సి వున్నది.

కార్మికుల హక్కులు, స్వేచ్ఛకొరకు పోరాడుతూనే శాంతి, నిరాయుధీకరణకొరకు ప్రతి కార్మిక సంఘం కృషి చేయాలి.

అంతర్జాతీయ ఉద్రిక్తత సడలించడానికి, సామ్రాజ్యవాదానికి, వలస విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటాలకు, గల దగ్గర సంబంధాన్ని గుర్తిస్తూ, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో సాగుతున్న విముక్తి ఉద్యమాలకు అభినందనలు తెలుపుతూ, క్యూబా, కాంగో ప్రజల పోరాటాలతో ఐక్యత ప్రకటిస్తున్నాం.

శాంతియుత పరిశ్రమ అయిన ఆహార పరిశ్రమకు చెందిన కార్మికులంతా, వాడకపు వస్తువుల ఉత్పత్తికి పెంపుదలకి, పంటలు, శాస్త్రీయాభివృద్ధికొరకు కృషి చేయాలి.

సోషలిస్టు దేశాలలో ఆహారపదార్థాలు, పుగాకు, ఉత్పత్తుల పెంపుదలతోబాటు, కార్మికుల జీవన ప్రమాణంలోకూడా నిలకడ అయిన పెంపుదల కలదని ఈ పరిశ్రమలలో కార్మికుల స్థితిగతుల పరిశీలన తెలియచేస్తోంది. ఈ దేశాలలో ప్రజల జీవన, పని పరిస్థితులు అభివృద్ధిపరచడానికే టెక్నికల్ అభివృద్ధి వినియోగించబడుతోంది. సోషలిస్టు ప్రజాస్వామ్యం పురోగమించినకొలదీ, ట్రేడ్ యూనియన్ల హక్కులు, కార్యకలాపాలు విస్తృతమవుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాలలో పరిస్థితులు తద్విరుద్ధంగా వున్నాయి. గుత్త పెట్టుబడిదారీ విధానం అధికారంలోవున్నచోట్ల కార్మికులను దోచుకో

— జాతీయ అంతర్జాతీయ కార్మికోద్యమ ఐక్యతను పటిష్టి జాతీయ, అంతర్జాతీయ కార్యాచరణకు పూనుకొందాం.

— అన్ని దేశాల కార్మికులమధ్య సౌభ్రాతృత్వ ఐక్యత వర్ధిల్లుగాక. ప్రపంచములోని అన్ని జాతులమధ్య శాంతిస్నేహాలు వర్ధిల్లుగాక.

## తీర్మానాలు

“ముఖ్య తీర్మానంలో ఈ మహాసభ ప్రపంచమందలి శాంతిశక్తులు బలపడుతున్నందులకు, వలదేశాల ప్రజలు విముక్తి పోరాటాలద్వారా, స్వతంత్రం పొందుతున్నందులకు, ఆహార పుగాకు పరిశ్రమల కార్మికులుతమ జీవితాలను బాగుచేసుకొనడానికి సాగిస్తున్న పోరాటాలకు, హర్షం తెలిపింది

పెట్టుబడిదారీ దేశాలు, వలస దేశాలలో ఆహార, పుగాకు కార్మికుల పరిస్థితులు గత కొలది సంవత్సరాలలో హీనంగా తయారైనాయి. ఈ దేశాలలోని ఆర్థిక విధానాన్ని సైనికీకరణ వైపుకు మళ్ళించి, ఆయుధ ఉత్పత్తి పోటీలోనికి దించడం, గుత్త పెట్టుబడి పిడికిలి కార్మికులపై బిగువై కార్మికుల కొనుగోలుశక్తి పడిపోవటం, కార్మికుల దోపిడీ ఎక్కువ కావడం దీనికి ప్రధాన కారణాలు.

ఎన్నడూ లేనంతగా కార్మికుల ట్రేడ్ యూనియన్ల హక్కులు, ప్రజాస్వామిక హక్కులపై దాడి జరుగుతోంది. ఈ పరిశ్రమలలో అనేక మంది కార్మికులు, నాయకులు నిర్బంధ విధానాలకు గురిఅయారు. దక్షిణాఫ్రికాలాంటిచోట్ల ప్రభుత్వాలు క్రూరజాతి విచక్షణా విధానాన్నికూడా అమలుజరుపుతున్నాయి.

అన్యాయం, ఆకలి, హీనస్థితులకు వ్యతిరేకంగా జరిగే యీ పోరాటాలకు తన తోడ్పాటును యీ మహాసభ ప్రకటించింది. గుత్తపెట్టుబడిదార్లు, అభివృద్ధినిరోధక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడ్డమే నేటి ప్రధాన కర్తవ్యంగా, కార్మికసంఘాల, యీ అంతర్జాతీయ కార్మికసంస్థల ప్రధానకర్తవ్యంగా వుండాలి. ఈ పోరాటం ఆశయాలు —

- వేతనాల పెంపుదల - వేతనం తగ్గకుండా పని గంటలతగ్గింపు - చట్టరీత్యా నిర్ణయించబడ్డ కనీసవేతనం - సాంఘిక భద్రతయేర్పాటు,

పెంపుదలకూ - కొత్త టెక్నిక్ ప్రవేశపెట్టుటవల్ల కలిగే నష్టాలనరికట్టుట - పని చేసేహక్కు - పూర్తిపని, నిరుద్యోగభృతి - జాతి, లింగ, వయోవిచక్షణాల తొలగింపు - ట్రేడ్ యూనియన్, ప్రజాస్వామిక హక్కులు - గుత్తపెట్టుబడి అధికారాలను తగ్గించడం - గావుండాలి.

ఈ పరిస్థితులలో శాంతిని కాపాడ్డం, బలపర్చడం, కొరకు పోరాడ్డం అంతర్జాతీయ కార్మికోద్యమ ముఖ్య కర్తవ్యంగా వుంటుంది. సామ్రాజ్య వాదుల కుట్రలు బయటపెట్టడానికి

- అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపు, శాంతియుత సహజీవనం - విశ్వాంతరాళ పరిపూర్ణ నిరాయుధీకరణ - యితర దేశాలలో మిలటరీ కేంద్రాల తొలగింపు - అణు ఆయుధ పరీక్షలు ఆయుధాల తయారీలపై నిషేధం - జాతీయ విముక్తి, అన్ని జాతులకు స్వేచ్ఛ - ప్రజాస్వామ్యం - జర్మనీ తిరిగి మిలటరీతత్వం తలెత్తకుండా చేయడం - కొరకు విరామంలేని కృషి చేయాలి.

ఈ ప్రయత్నాలు ఫలిస్తే అనవసర మిలటరీ ఖర్చులు తగ్గుతాయి. ఆ ధనాన్ని వేతనాల పెంపుదల, పన్నుల తగ్గింపు వాడకపు సరకుల ధరల తగ్గింపు, గృహనిర్మాణం, యితర సాంఘిక కార్యకలాపాలకు వినియోగించ వచ్చు. కార్మికుల కొనుగోలుశక్తి పెరిగి, నిరుద్యోగం తగ్గి, ఉద్యోగ భద్రత ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా ప్రజలు విరామమెరుగని బలమైన ఐక్యపోరాటం సాగించడం ద్వారానే, యుద్ధకారణమైన సామ్రాజ్యవాదాన్ని వేరుచేసి, పై ఆశయాలు సాధించగలరని కార్మికవర్గం గమనించాలి.

కార్మికవర్గ ఐక్యతయొక్క ప్రాముఖ్యత నేడు చాలా హెచ్చుగా వున్నది. అందువల్లనే "స్వతంత్ర ట్రేడ్ యూనియన్ల అంతర్జాతీయ సమాఖ్య" (ప్రపంచ కార్మిక సమాఖ్యకు పోటీసంస్థ) కు అనుబంధించబడ్డ అనేక, పునాది కార్మికసంఘాలు కూడా అంతర్జాతీయ ఐక్య కార్యాచరణ వుండాలని ప్రకటించాయి. అందువల్ల యీ సందర్భంలో మన అంతర్జాతీయ సంస్థ చొరవతీసుకోవాలి. అంతర్జాతీయ టెక్నికల్ కమిటీలను నియమిత విరామంతో సమావేశపరచాలి. స్త్రీ కార్మికుల హక్కుల రక్షణకు కోర్కెల సాధనకు ప్రత్యేకంగా పోరాడేందుకు యీ పరిశ్రమలలో స్త్రీల అం

ప్లాతీయసభ జరపాలి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్‌లో కూడా మన సంస్థ చురుకుగా పనిచేయాలి"

రెండవ తీర్మానంలో యీపరిశ్రమల కార్మికులు సాగిస్తున్న పోరాటాలను ప్రస్తావించడం జరిగింది.

"ఈపరిశ్రమల కార్మికులు తమ ఆర్థిక, సాంఘికకోర్కెల కొరకు పోరాడుతూనే జాతీయ స్వాతంత్రంకొరకు జరిగేపోరాటాలలో పాల్గొంటున్నారు. వలస దోపిడీవిధానానికి వ్యతిరేకంగా సాగుతున్న వీరి ప్రధాన ఆర్థిక సాంఘికకోర్కెలు—

—వేతనాల పెంపుదల, నియమితకనీసవేతనం, ఒకేపనికి ఒకేవేతనం, జాతివివక్షణ అంతంకావడం - వృత్తిశిక్షణ, అర్హత - పని గంటలతగ్గింపు, వేతనంపై శెలవులు - కార్మిక సంరక్షణ, ఆరోగ్యరక్షణ - తొలగింపు, నిరుద్యోగాల నుండి రక్షణ - సాంఘికభద్రత, గృహాలు, పాఠశాలలు - ట్రేడ్ యూనియన్ హక్కులు - మొదలగునవి.

విదేశీ గుత్తపెట్టుబడిదార్లనుండి విముక్తిపొంది, నూతన ఆర్థిక విధానాన్ని నిర్మించుకొనేందుకు సాగే జాతీయస్వాతంత్ర్య పోరాటాలనుండి, యీ ఆర్థిక సాంఘిక కోర్కెలకొరకు జరిగే పోరాటాలు వేరుకావు.

సోషలిస్టు దేశాల విజయాలు, విముక్తి చెందిన దేశాల అభివృద్ధి, ప్రపంచమంతటా కార్మికుల పోరాటాల ఫలితంగా, జాతీయ విముక్తి ఉద్యమాలు విజృంభించడంతో వలసాధిపతులు పాతపద్ధతిలో పరిపాలన సాగించలేక, కొత్తపద్ధతులలో, ఆయా దేశాలలోని సహజ సంపదను, మానవశక్తిని దోచుకోవడం ప్రారంభించారు. వెనుకబడ్డ దేశాలను ఆర్థిక సహాయం చేస్తామనే పేరుతో, అమెరికా సామ్రాజ్యవాదులు ఎక్కువ వడ్డీకి అప్పులిచ్చి అమెరికన్ సరుకులు కొనిపించి, మిలటరీ అగ్రిమెంట్లు చేయించుకొని, సామ్రాజ్యవాద గుత్తాధిపత్యం క్రింద యీ దేశాలను ఉంచుకో చూస్తున్నారు.

అందువల్ల కార్మికులు జాగ్రత్తగా వుండి యీ కొత్తవలస విధానాన్ని కూడా ఎదిరించాలి. వలస విధానాన్ని సామ్రాజ్యవాదాన్ని తొలగద్రోయవచ్చని కాంగో, క్యూబా, గినీఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ సందర్భంలో సోషలిస్టు దేశాల తోడ్పాటును, ప్రజల దీక్షను అభినందించాలి.

అల్జీరియాలో ఫ్రెంచి సామ్రాజ్యవాదుల యుద్ధాన్ని, దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ విధానాన్ని, ఆఫ్రికా, ఆసియా, ద. అమెరికాలలో వారి జాతికి, వర్గానికి విశ్వాస పాత్రులుగా వున్న కార్మికసంఘ కార్యకర్తలపై నిర్బంధ విధానాన్ని యీ మహాసభ ఖండిస్తోంది. ప్రపంచంలో కార్మికులంతా ఆయా ప్రజల పోరాటాలను బలపరచి వారికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తోంది.

వలస, వెనుకబడ్డ దేశాల ఆహార, పుగాకు కార్మికులంతా తమ సంఘాలను బలపరుచుకొని ఐక్యతను, ప్రజాస్వామిక పద్ధతులను వృద్ధిపరచుకోవాలి. ఆహార, పుగాకు కార్మిక సంఘాలువర్గ స్వభావాన్ని విడనాడరాదు. కార్మిక వర్గ ప్రయోజనాలు విడిచిపెట్టకుండానే, జాతీయ పోరాటాలలో యితరవర్గ ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకోవాలి.

సామ్రాజ్యవాదులు, వలసదేశాల కార్మికులను, విముక్తి చెందిన దేశాల కార్మికులతోనూ, సామ్రాజ్యవాద దేశాల కార్మికుల ఉద్యమాలతోనూ కలవకుండా చేయడానికి కుట్ర పన్నుతున్నారు. అందువల్ల అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యత వలస వ్యతిరేక పోరాటాలను బలపరస్తుంది.

ఈ కార్మికవర్గ అంతర్జాతీయ ఐక్యత సాధించబడకపోతే వలస వ్యతిరేక పోరాటం, శాంతికొరకు పోరాటం బలహీన పడతాయి ప్రపంచ శాంతి, వలస విధానానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం. శాంతియుత సహజీవనం జాతీయ విముక్తి ఉద్యమాలకు పూర్తి విజయానికి, ట్రేడ్ యూనియన్‌ల నిర్మాణానికి అనుకూల వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. నిరాయుధీకరణ, వెనుకబడ్డ ఆర్థిక విధానాలను వృద్ధిపరచుకోడానికి, ముఖ్యమైన ఆహార పరిశ్రమలను నెలకొల్పడానికి తోడ్పడుతుంది.

ఈ అంతర్జాతీయ సంస్థ, దాని సభ్యసంఘాలు వలస, వెనుకబడ్డ దేశాల ప్రజలు వలస విధానానికి, దాని వినాశకర ఫలితాలకు వ్యతిరేకంగా సాగించే పోరాటాలకు యినుమిక్కిలిగా తోడ్పడాలి. ఉమ్మడి శత్రువైన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్ని ముఖాల జరిగే పోరాటాలను బలపర్చడమే వాటికి తోడ్పడ్డం. ఈ ఉమ్మడి దోపిడీదారుతో పోట్లాడ్డం గుర్తించుకున్నపుడు పెట్టుబడిదారీ దేశాల, వలస దేశాల కార్మికుల మధ్య

తీన్న ఐక్యత రోజురోజూ బలపడుతున్నది. పెట్టుబడిదారీ విధానం నుండి విముక్తి చెందిన దేశాలలో విజయవంతంగా సోషలిజం, కమ్యూనిజముల నిర్మాణం, క్రమేపీ సామ్రాజ్యవాదాన్ని బలహీనపరుస్తోంది.

వలస, వెనుకబడ్డ దేశాలలోని కార్మిక సంఘాలకు, వాటి అనుబంధాలను మత రాజకీయాలను పురస్కరించుకుని సహాయపడ్డం జరగడంలేదు. ఈ సంస్థ కార్మిక సంఘాలకిచ్చే సహాయం.

— ఉత్తర ప్రత్యుత్తరాలు, జరిగేవన్న పర్యటనలు,

— ఈ దేశాలు ప్రత్యేక సమస్యలపై సభలు ఏర్పాటు చేయడం -

బాధ్యులయిన అంతర్జాతీయ కార్మిక నాయకులు, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా, అరబ్ దేశాలలో పర్యటించడం - అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ బులెటిన్స్‌లో వార్తలు, వ్యాసాలు ప్రకటించడం – ఆఫ్రికా గురించి ప్రత్యేకపుస్తకం ప్రచురించడం – సోషలిస్టు దేశాలలో స్కూల్సులో నిపుణత గల కార్మికులకు శిక్షణయివ్వడానికి సహాయపడడం – ప్రపంచ కార్మిక సమాఖ్య ప్రత్యేక స్కూల్సులో ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు శిక్షణ యిచ్చి తోడ్పడడం – మొదలగు రూపాలలో వున్నది.

కార్మికుల విముక్తి, వలసప్రజల స్వతంత్రానికి, యుద్ధానికి వ్యతిరేకంగానూ జరిగే పోరాటాలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంతోబాటు ఒకేసారి జరుగుతాయి. అందువల్ల యీ పోరాటాల్లో అంతిమ విజయం సాధించేవరకు శక్తిబలంతో అన్ని పరిశ్రమలలోని కార్మికులు పోరాడాలని యీ మహాసభ విజ్ఞప్తి చేస్తోంది.

★

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2.

౨౮౮

# ఆహార, పుగాకు పరిశ్రమల అంతర్జాతీయ తృతీయ మహాసభ

[1960 ఆగస్టు 27 నుండి 31 వరకు బుడాపెస్టులో]

# విజ్ఞప్తి - తీర్మానాలు

Appeal & Resolutions of Food & Tobacco TUI

వెల: 10 నయాపైసలు.

ANDHRA STATE I. L. T. D. CO. WORKERS' UNION
GOVERNORPET - VIJAYAWADA.

★

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ
వర్కర్స్ యూనియన్, విజయవాడ.

ఆహార, పొగాకు తదితర పానీయ, పరిశ్రమలలోను, హోటల్సు మొదలగువాటిలోనూ పనిచేసే కార్మికుల అంతర్జాతీయ తృతీయ మహాసభ బల్గేరియా ముఖ్యపట్టణమైన బుడాపెస్టు నగరంలో 1960 ఆగస్టు, 27 నుండి 31 వరకు జరిగింది. ఈ మహాసభ, యీ పరిశ్రమల్లో పనిచేసే 36 దేశాలలోని 1 కోటి 5 లక్షల కార్మికుల ప్రతినిధులు యీసభలో పాల్గొన్నారు.

# మహాసభ విజ్ఞప్తి

ఈ పరిశ్రమలలో ప్రపంచంలోనున్న 1 కోటి 5 లక్షలనుండి వివిధ జాతులు, మతాలు, రాజకీయాభిప్రాయములుగల కార్మికులకు యీ మహాసభ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆసియా, యూరోపు, ఆఫ్రికా, అమెరికా, మొదలగు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన మేమంతా స్నేహ వాతావరణంలో, యీ కార్మికుల జీవిత, పని పరిస్థితులు పోరాటాలు, ఆశయాలు మొదలగు వాటినిగురించి చర్చించాం. ఈ చర్చ సందర్భంలో ప్రపంచ శాంతిశక్తుల పురోగమనం, సోషలిస్టుదేశాల అభివృద్ధి, జాతీయ విముక్తి పోరాటాల విజయాలు, పెట్టుబడిదారీ దేశాల కార్మికవర్గ పోరాటాల తీవ్రతలను దృష్టియందుంచుకున్నారు.

ప్రపంచమందలి వివిధజాతుల ప్రజలు, ప్రపంచాన్నంతా విధ్వంసం చేసే మరొక మారణయుద్ధాన్ని రాకుండా చేయుటంద్వారా, సామ్రాజ్యవాదుల్ని నిరాయుధుల్ని చేసి తత్ఫలితంగా విడుదలకాబడ్డ సర్వశక్తుల్ని, ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానికాభివృద్ధికొరకు, యుద్ధ వ్యయాన్ని ముఖ్యంగా వెనుకబడ్డదేశాలలో ఆహార పొగాకు పరిశ్రమల అభివృద్ధికి వినియోగపడాలని కోరడాన్ని యీ మహాసభ అభినందించింది.

సామ్రాజ్యవాదులు నిరాయుధీకరణను అంగీకరిస్తారనే భ్రమలుండరాదు. కార్మికులు ప్రజలు విడువకుండా సాగించే పోరాటంద్వారానే, యుద్ధకారకులగు సామ్రాజ్యవాదులు వేరుచేయబడతారు. సామ్రాజ్యవాదులు శాంతి సహజీవనాన్ని వ్యతిరేకిస్తారని, వివిధదేశాల ప్రజల ఐక్యతే వారి యుద్ధప్రయత్నాలను దెబ్బతీసి శాంతిని నెలకొల్పుతుందని మనకు తెలుసు. నేడు క్యూబా, కాంగోలలోని ఘటనలే యిందుకు నిదర్శనాలు.

అందువల్ల యీ పరిశ్రమలలో పనిచేసే ప్రపంచమందలి స్త్రీ, పురుష కార్మికులంతా —

శాంతిసంరక్షణ, అంతర్జాతీయఉద్రిక్తతను తొలగించడంద్వారా శాంతియుత సహజీవనం - పూర్తి నిరాయుధీకరణ - విదేశాలలో మిలటరీ కేంద్రాలను తొలగించడం - అణు ఆయుధ పరీక్షలను నిషేధించడంకొరకూ —

జర్మనీ, జపాన్‌లలో మిలటరీతత్వం తలెత్తడానికి - అన్ని దేశాల మధ్య వ్యాపార వైజ్ఞానిక కార్యకలాపాలమధ్య ఏర్పడ్డ నిషేధాలు, వివక్షతకు - చైనాను ఐక్యరాజ్యసమితి బయట ఉంచడానికి, వ్యతిరేకంగానూ పోరాడాల్సి వున్నది.

కార్మికుల హక్కులు, స్వేచ్ఛకొరకు పోరాడుతూనే శాంతి, నిరాయుధీకరణకొరకు ప్రతి కార్మిక సంఘం కృషి చేయాలి.

అంతర్జాతీయ ఉద్రిక్తత సడలించడానికి, సామ్రాజ్యవాదానికి, వలస విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటాలకు, గలదగ్గర సంబంధాన్ని గుర్తిస్తూ, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో సాగుతున్న విముక్తి ఉద్యమాలకు అభినందనలు తెలుపుతూ, క్యూబా, కాంగో ప్రజల పోరాటాలతో ఐక్యత ప్రకటిస్తున్నాం.

శాంతియుత పరిశ్రమ అయిన ఆహార పరిశ్రమకు చెందిన కార్మికులంతా, వాడకపు వస్తువుల ఉత్పత్తికి పెంపుదలకు, పంటలు, శాస్త్రీయాభివృద్ధికొరకు కృషి చేయాలి.

సోషలిస్టు దేశాలలో ఆహారపదార్థాలు, పుగాకు, ఉత్పత్తుల పెంపుదలతోపాటు, కార్మికుల జీవన ప్రమాణంలోకూడా నిలకడ అయిన పెంపుదల గలదని ఈ పరిశ్రమలలో కార్మికుల స్థితిగతుల పరిశీలన తెలియచేస్తోంది. ఈ దేశాలలో ప్రజల జీవన, పని పరిస్థితులు అభివృద్ధిపరచడానికే టెక్నికల్ అభివృద్ధి వినియోగించబడుతోంది. సోషలిస్టు ప్రజాస్వామ్యం పురోగమించినకొలదీ, ట్రేడ్ యూనియన్ల హక్కులు, కార్యకలాపాలు విస్తృతమవుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాలలో పరిస్థితులు తద్విరుద్ధంగా వున్నాయి. గుత్తపెట్టుబడిదారీ విధానం అధికారంలోవున్న చోట్ల కార్మికులను దోచుకో

వడం పెంచి విపరీతమైన లాభాలను తీస్తున్నారు. ఈ దేశాలలో టెక్నికల్ అభివృద్ధి లాభాలు పంచుకోవడానికి గనుక, నిరుద్యోగం నానాటి పెరుగుతోంది.

పెట్టుబడి కేంద్రీకరించబడుతున్న కొలదీ, స్త్రీ కార్మికులయెడ విచక్షణ హెచ్చవుతోంది. పెట్టుబడిదార్లు వారి దోపిడీవిధానాన్ని "మానవ సంబంధాలు" "ప్రజల పెట్టుబడిదారీవిధానం" అనే ముసుగులక్రింద మరుగుపరచి, కార్మికులలో చీలికలు తెచ్చి కార్మిక సంఘాలను తప్పుత్రోవ పట్టించ చూస్తున్నారు. వాస్తవానికి ట్రేడ్ యూనియన్ హక్కులు, ప్రజాస్వామిక స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. కార్మికులుగా వున్న సంఘకార్యకర్తలు నిర్బంధవిధానానికి గురిచేయబడుతున్నారు.

వలస, అర్థవలస దేశాల కార్మికులు దోపిడీ, నిర్బంధ విధానాలకే కాకుండా జాతివిచక్షణకు కూడా గురిచేయబడుతున్నారు.

కాబట్టి ప్రపంచమందలి ఆహారపుగాకు కార్మికులంతా, షాపు, జాతి స్థాయిలలో ఐక్యమై.

— కనీసవేతనాలు, వేతనాల పెంపుదల
— వేతనం తగ్గకుండా పని గంటల తగ్గింపుకు
— పని హక్కు, ఉద్యోగ గ్యారంటీ నిరుద్యోగభృతి
— సాంఘికభద్రత ఏర్పాటు, రక్షణ, విస్తృతి
— వయస్సు, లింగ, జాతి విచక్షణలనిర్మూలన
— స్త్రీ, పురుషులకు ఒకేపనికి ఒకేవేతనం
— పనివేగం తగ్గింపు, ఆటోమేషన్ నష్టాలకు వ్యతిరేకంగాపోరాటం
— ట్రేడ్ యూనియన్ హక్కులు ప్రజాస్వామిక స్వేచ్ఛల రక్షణ
— గుత్త పెట్టుబడిదారీ అధికారాల తగ్గింపు
— ప్రతి సంస్థలోను హక్కుల సాధనలకొరకు పోరాడాలి.

మన పోరాటాల అభివృద్ధి, విజయాలకు ఐక్య కార్యాచరణ అవసరమని మన అనుభవాలు చెబుతున్నాయి.

సమిష్టి [illegible]లకోసం స్థానికంగా సంస్థ స్థాయిలోనూ, పిమ్మట ప్రాంతీయంగాను, పరిశ్రమవారీగాను, జాతీయస్థాయిలలోను తమ హక్కుల

కొరకు ఐక్యతను నిర్మించాలి. ప్రపంచ శాంతి, వివిధ జాతుల స్వాతంత్ర్యాల కొరకు అంతర్జాతీయస్థాయిలో సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడులకు వ్యతిరేకంగా ఐక్యత నిర్మించాలి.

పెట్టుబడి ఎగుమతి, అంతర్జాతీయ గుత్తపెట్టుబడుల మధ్య దగ్గరసంబంధాలు, ఆర్థిక రాజకీయ మిలటరీ సంబంధాలు పెంపుకావడంతో కార్మికవర్గం తమస్వదేశాలలోని అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలకే కాకుండా, అమెరికా లాంటి సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడి దార్ల దాడికికూడా గురి కావలసి వస్తోంది. అమెరికా తన భాగస్వాములకు పంచిన మిలటరీ ఖర్చుల భారాన్ని కార్మికవర్గం మోయాల్సివస్తోంది.

అందువల్ల యిప్పుడు కార్మికులు పోరాటాలలోనికి దిగినపుడు తమ దేశాలలోని వర్గ శత్రువులతోపాటు, అంతర్జాతీయ పెట్టుబడిదారీ వర్గాన్ని కూడా ఎదుర్కోవలసి వుంటుంది.

పెట్టుబడిదార్లమధ్య పోటీలు, వివాదాలు వున్నా కార్మికులను, జాతీయ విముక్తిఉద్యమాలను అణచడానికి, ఎలాఐక్యం కావాలో వారు నేర్చుకున్నారు.

కాబట్టి గుత్తపెట్టుబడిదారీ సంస్థలు, ఆయుధ వ్యాపారస్థులకు వ్యతిరేకంగా అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతను నిర్మించుకోవలసిన ఆవసరం యిదివరకు ఎన్నడూ లేనంతగా యిప్పుడు ఏర్పడింది. మనం ఐక్యతతో నిల్చినపుడు ఓటమి ఎరుగని పెద్దశక్తిఅని పోరాటాలు రుజువుచేస్తున్నాయి. మనజీవితాలు బాగుపరచుకోడానికి సమిష్టి ఆశయాల సాధనకు ఏర్పడ్డ మన ఐక్యతను ఏసిద్ధాంత భేదాలు చెడగొట్ట లేవు.

ఈ మహాసభలో, మన బలం, శాంతి, అభివృద్ధి, సంపదలు సాధించడానికి గల అవకాశాలు తెలుసుకున్నాం గనక, విశ్వాసంతోనూ, దృఢనిశ్చయంతోనూ, ఎట్టి ఆలస్యం చేయకుండా యీ పోరాటంలో చేరవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాం.

— మన కార్మిక సంఘాలు బలపర్చుకుందాం.

— యితర దేశాలలో పర్యటనలు, అనుభవాలు యిచ్చి పుచ్చుకోవడం పై పెంపొందించుకుందాం.

— జాతీయ అంతర్జాతీయ కార్మికోద్యమ ఐక్యతకు సుస్థి జాతీ అంతర్జాతీయ కార్యాచరణకు పూనుకొందాం.

— అన్ని దేశాల కార్మికులమధ్య సౌభ్రాతృత్వఐక్యత వర్ధిల్లగాక, ప్రపంచములోని అన్ని జాతులమధ్య శాంతిస్నేహాలు వర్ధిల్లగా

# తీర్మానాలు

"ముఖ్య తీర్మానంలో ఈ మహాసభ ప్రపంచమందలి శాంతిశక బలపడుతున్నందులకు, వలదేశాల ప్రజలు విముక్తి పోరాటాలద్వా స్వతంత్రం పొందుతున్నందులకు, ఆహార పుగాకు పరిశ్రమల కార్మికులు జీవితాలను బాగుచేసుకోవడానికి సాగిస్తున్న పోరాటాలకు, హర్షం తెలిపిం

పెట్టుబడిదారీ దేశాలు, వలస దేశాలలో ఆహార, పుగాకు కా కుల పరిస్థితులు గత కొలది సంవత్సరాలలో హీనంగా తయారైనాయి. దేశాలలోని ఆర్థిక విధానాన్ని సైనికీకరణ వైపుకు మళ్ళించి, ఆయు ఉత్పత్తి పోటీలోనికి దించడం, గుత్త పెట్టుబడి పిడికిలి కార్మికులపై బిగు కార్మికుల కొనుగోలుశక్తి పడిపోవటం, కార్మికుల దోపిడీ ఎక్కువ కావడ దీనికి ప్రధాన కారణాలు.

ఎన్నడూ లేనంతగా కార్మికుల ట్రేడ్ యూనియన్ల హక్కుల ప్రజాస్వామిక హక్కులపై దాడి జరుగుతోంది. ఈ పరిశ్రమలలో అనే మంది కార్మికులు, నాయకులు నిర్బంధ విధానాలకు గురిఅయారు. దక్షిణాఫ్రికాలాంటిచోట్ల ప్రభుత్వాలు క్రూరజాతి విచక్షణా విధానాన్ని కూడ అమలుజరుపుతున్నాయి.

అన్యాయం, ఆకలి, హీనస్థితులకు వ్యతిరేకంగా జరిగే యీ పోరాటాలకు తన తోడ్పాటును యీ మహాసభ ప్రకటించింది. గుత్తపెట్టుబడార్లు, అభివృద్ధినిరోధక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడ్డమే ట్రే ప్రధాన కర్తవ్యంగా, కార్మికసంఘాల, యీ అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రధానకర్తవ్యంగా వుండాలి. ఈ పోరాటం ఆశయాలు —

- వేతనాల పెంపుదల - వేతనం తగ్గకుండా పని గంటలతగ్గింపు - చట్టరీత్యా నిర్ణయించబడ్డ కనీసవేతనం - సాంఘిక భద్రతయేర్పాటు

...పురలహా - కొత్తటెక్నిక్ ప్రవేశపెట్టుటవల్ల వచ్చే నష్టాలనరికట్టుట - పని సిహక్కు పూర్తిపని, నిరుద్యోగభృతి - జాతి, లింగ, వయోవిచక్షణల తొలగింపు - ట్రేడ్‌యూనియన్; ప్రజాస్వామిక హక్కులు - గుత్తపెట్టుబడి అధికారాలను తగ్గించడం - గా వుండాలి.

ఈ పరిస్థితులలో శాంతిని కాపాడ్డం, బలపర్చడం, కొరకు పోరాడ్డం అంతర్జాతీయ కార్మికోద్యమ ముఖ్యకర్తవ్యంగా వుంటుంది. సామ్రాజ్యవాదుల కుట్రలు బయటపెట్టడానికి

- అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపు, శాంతియుత సహజీవనం - సర్వంతకాల పరిపూర్ణ నిరాయుధీకరణ - యితర దేశాలలో మిలటరీ కేంద్రాల తొలగింపు - అణు ఆయుధ పరీక్షలు ఆయుధాల తయారీలపై నిషేధం - జాతీయ విముక్తి, అన్ని జాతులకు స్వేచ్ఛ - ప్రజాస్వామ్యం - జర్మనీ తిరిగి మిలటరీకరణం తలెత్తకుండా చేయడం - కొరకు విరామంలేని కృషి చేయాలి.

ఈ ప్రయత్నాలు ఫలిస్తే అనవసర మిలటరీ ఖర్చులు తగ్గుతాయి. ఆ ధనాన్ని వేతనాల పెంపుదల, పన్నుల తగ్గింపు వాడకపు సరకుల ధరల తగ్గింపు, గృహనిర్మాణం, యితర సాంఘిక కార్యకలాపాలకు వినియోగించవచ్చు. కార్మికుల కొనుగోలుశక్తి పెరిగి, నిరుద్యోగం తగ్గి, ఉద్యోగభద్రత ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా ప్రజలు విరామమెరుగని బలమైన ఐక్యపోరాటం సాగించడంద్వారానే, యుద్ధకారణమైన సామ్రాజ్యవాదాన్ని వేరుచేసి, పై ఆశయాలు సాధించగలరని కార్మికవర్గం గమనించాలి.

కార్మికవర్గ ఐక్యతయొక్క ప్రాముఖ్యత నేడు చాలా హెచ్చుగా వున్నది. అందువల్లనే "స్వతంత్ర ట్రేడ్, యూనియన్‌ల అంతర్జాతీయ సమాఖ్య" (ప్రపంచకార్మిక సమాఖ్యకు పోటీసంస్థ) కు అనుబంధించబడ్డ అనేకం, పుగాకు కార్మికసంఘాలు కూడా అంతర్జాతీయ ఐక్య కార్యాచరణ వుండాలని ప్రకటించాయి. అందువల్ల యీ సదస్సు లో మన అంతర్జాతీయ సంస్థ చొరవతీసుకోవాలి. అంతర్జాతీయ టెక్నికల్ కమిటీలను నియమిత విరామంతో సమావేశ పరచాలి. స్త్రీకార్మికుల హక్కుల రక్షణకు కోర్కెల సాధనకు ప్రత్యేకంగా పోరాడేందుకు యీ పరిశ్రమలలో స్త్రీల అంత

స్థాయిసభ జరపాలి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్‌లో కూడా మన సంస్థ చురుకుగా పనిచేయాలి”

రెండవ తీర్మానంలో యీపరిశ్రమల కార్మికులు సాగిస్తున్న పోరాటాలను ప్రస్తావించడం జరిగింది.

“ఈపరిశ్రమల కార్మికులు తమ ఆర్థిక, సాంఘికకోర్కెల కొరకు పోరాడుతూనే జాతీయ స్వాతంత్ర్యంకొరకు జరిగేపోరాటాలలో పాల్గొంటున్నారు. వలస దోపిడీవిధానానికి వ్యతిరేకంగా సాగుతున్న వీరి ప్రధాన ఆర్థిక సాంఘికకోర్కెలు—

—వేతనాల పెంపుదల, నియమితకనీసవేతనం, ఒకేపనికి ఒకేవేతనం, జాతివివక్షణ అంతంకావడం - వృత్తిశిక్షణ, అర్హత - పని గంటలతగ్గింపు, వేతనంతో సెలవులు - కార్మిక సంరక్షణ, ఆరోగ్యరక్షణ - తొలగింపు, నిరుద్యోగాల నుండి రక్షణ - సాంఘికభద్రత, గృహాలు, పాఠశాలలు - ట్రేడ్ యూనియన్ హక్కులు - మొదలగునవి.

విదేశీ గుత్తపెట్టుబడిదార్లనుండి విముక్తిపొంది, నూతన ఆర్థిక విధానాన్ని నిర్మించుకొనేందుకు సాగే జాతీయస్వాతంత్ర్య పోరాటాలనుండి, యీ ఆర్థిక సాంఘిక కోర్కెలకొరకు జరిగే పోరాటాలు వేరుకావు.

సోషలిస్టు దేశాల విజయాలు, విముక్తి చెందిన దేశాల అభివృద్ధి ప్రపంచమంతటా కార్మికుల పోరాటాల ఫలితంగా, జాతీయ విముక్తి ఉద్యమాలు విజృంభించడంతో వలసాధిపతులు పాతపద్ధతిలో పరిపాలన సాగించలేక, కొత్తపద్ధతులలో, ఆయా దేశాలలోని సహజ సంపదను, మానవశక్తిని దోచుకోవడం ప్రారంభించారు. వెనుకబడ్డ దేశాలకు ఆర్థిక సహాయం చేస్తామనే నెపంతో, అమెరికా సామ్రాజ్యవాదులు ఎక్కువ వడ్డీకి అప్పులిచ్చి అమెరికన్ సరుకులు కొనిపించి, మిలటరీ అగ్రిమెంట్లు చేయించుకొని, సామ్రాజ్యవాద గుత్తాధిపత్యం క్రింద యీ దేశాలను ఉంచుకో చూస్తున్నారు.

అందువల్ల కార్మికులు జాగ్రత్తగా వుండి యీ కొత్తవలస విధానాన్ని కూడా ఎదిరించాలి. వలస విధానాన్ని సామ్రాజ్యవాదాన్ని తొలగద్రోయవచ్చని కాంగో, క్యూబా, గినీ ఘనాలు రుజువుచేస్తున్నాయి. ఈ సందర్భంలో సోషలిస్టు దేశాల తోడ్పాటును, ప్రజల దీక్షను అభినందించాలి.

ఆఫ్రికాలో ఫ్రెంచి సామ్రాజ్యవాదుల యుద్ధాన్ని, దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ విధానాన్ని, ఆఫ్రికా, ఆసియా, ద. అమెరికాలలో వారి జాతికీ, వర్గానికి విశ్వాస పాత్రులుగా వున్న కార్మికసంఘ కార్యకర్తలపై నిర్బంధ విధానాన్ని యీ మహాసభ ఖండిస్తోంది. ప్రపంచంలో కార్మికులంతా ఆయా ప్రజల పోరాటాలను బలపరచి వారికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తోంది.

వలస, వెనుకబడ్డ దేశాల ఆహార, పుగాకు కార్మికులంతా తమ సంఘాలను బలపరుచుకొని ఐక్యతను, ప్రజాస్వామిక పద్ధతులను వృద్ధిపరచుకోవాలి. ఆహార, పుగాకు కార్మిక సంఘాలువర్గ స్వభావాన్ని విడనాడరాదు. కార్మిక వర్గ ప్రయోజనాలు విడిచిపెట్టకుండానే, జాతీయ పోరాటాలలో యితరవర్గ ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకోవాలి.

సామ్రాజ్యవాదులు, వలసదేశాల కార్మికులను, విముక్తి చెందిన దేశాల కార్మికులతోనూ, సామ్రాజ్యవాద దేశాల కార్మికుల ఉద్యమాలతోనూ కలవకుండా చేయడానికి కుట్ర పన్నుతున్నారు. అందువల్ల అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యత వలస వ్యతిరేక పోరాటాలను బలపరస్తుంది.

ఈ కార్మికవర్గ అంతర్జాతీయ ఐక్యత సాధించబడకపోతే వలస వ్యతిరేక పోరాటం, శాంతికొరకు పోరాటం బలహీన పడతాయి ప్రపంచ శాంతి, వలస విధానానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం. శాంతియుత సహజీవనం జాతీయ విముక్తి ఉద్యమాలకు పూర్తి విజయానికి, ట్రేడ్ యూనియన్ల నిర్మాణానికి అనుకూలు వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. నిరాయుధీకరణ, వెనుకబడ్డ ఆర్థిక విధానాలను వృద్ధిపరచుకోడానికి, ముఖ్యమైన ఆహార పరిశ్రమలను నెలకొల్పడానికి తోడ్పడుతుంది.

ఈ అంతర్జాతీయ సంస్థ, దాని సభ్యసంఘాలు వలస, వెనుకబడ్డ దేశాల ప్రజలు వలస విధానానికి, దాని వినాశకర ఫలితాలకు వ్యతిరేకంగా సాగించే పోరాటాలకు యినుమిక్కిలిగా తోడ్పడాలి. ఉమ్మడి శత్రువైన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్ని ముఖాల జరిగే పోరాటాలను బలపర్చడమే వాటికి తోడ్పడ్డం. ఈ ఉమ్మడి దోపిడిదారులతో పోట్లాడ్డం గుర్తించుకున్న పుడు పెట్టుబడిదారీ దేశాల, వలస దేశాల కార్మికుల మధ్య

ఉన్న ఐక్యత రోజురోజూ బలపడుతున్నది. పెట్టుబడిదారీ విధానం నుండి విముక్తి చెందిన దేశాలలో విజయవంతంగా సోషలిజం, కమ్యూనిజముల నిర్మాణం, క్రమేపీ సామ్రాజ్యవాదాన్ని బలహీనపరుస్తోంది.

వలస, వెనుకబడ్డ దేశాలలోని కార్మిక సంఘాలను, వాటి అనుబంధాలను మత రాజకీయాలను పురస్కరించుకుని సహాయపడ్డం జరగడంలేదు. ఈ సంస్థ కార్మిక సంఘాలకిచ్చే సహాయం.

— ఉత్తర ప్రత్యుత్తరాలు, డెలిగేషన్ల పర్యటనలు,

— ఈ దేశాల ప్రత్యేక సమస్యలపై సభలు ఏర్పాటు చేయడం -

ప్రాముఖ్యులయిన అంతర్జాతీయ కార్మిక నాయకులు, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా, అరబ్ దేశాలలో పర్యటించడం - అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ బులెటిన్స్‌లో వార్తలు, వ్యాసాలు ప్రకటించడం – ఆఫ్రికా గురించి ప్రత్యేకపుస్తకం ప్రచురించడం – సోషలిస్టు దేశాలలో స్కూళ్ళలో విద్య గల కార్మికులకు శిక్షణయివ్వడానికి సహాయపడడం – ప్రపంచ కార్మిక సమాఖ్య ప్రత్యేక స్కూళ్ళలో ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు శిక్షణ యిచ్చి తోడ్పడడం – ఇటువంటి రూపాలలో వున్నది.

కార్మికవర్గ విముక్తి, వలసప్రజల స్వతంత్రానికి, యుద్ధానికి వ్యతిరేకంగానూ జరిగే పోరాటాలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంతోపాటు ఒకేసారి జరుగుతాయి. అందువల్ల యీ పోరాటాల్లో అంతిమ విజయం సాధించేవరకు పూర్తిబలంతో అన్ని పరిశ్రమలలోని కార్మికులు పోరాడాలని యీ మహాసభ విజ్ఞప్తి చేస్తోంది.

☆

శ్రీ [illegible] ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2.